
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 02, ఏప్రిల్ 2023 16 పేజీలు





2లో...

## గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలి

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 32

సహర్
ఉ॥ 04 : 45







బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించుకుందాం

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**డా. బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణపై సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : డా. బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అందరి సలహాలు, సూచనలతో ఘనంగా నిర్వహించుకుందామని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈనెల 5న బాబు జగ్జీవన్‌రామ్, 11న జ్యోతిభాపూలే మరియు 14న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల

2లో...

## ఐదు నిముషాలు దాటితే..

# నో ఎంట్రీ

**ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇన్విజిలేటర్లపై చర్యలు**



నడిగూడెం, ప్రభాతవార్త : పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 3 నుండి 13 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఇన్విజిలేటర్లకు పలు సూచనలు జారీ చేశారు. 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 8:30 గంటలకు ఇన్విజిలేటర్లు ఆయా కేంద్రాల్లోని చీఫ్ సూపరింటెండెంట్‌లకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు కూడా 8:30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. 9:35 గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్‌లోకి అనుమతిస్తారు. ఐదు నిమిషాలు దాటితే విద్యార్థులను అనుమతించవద్దని ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

2 లో..

## ఫార్మా కంపెనీలో భారీ పేలుళ్లు

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

బీబీనగర్, ప్రభాతవార్త యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పరిధిలోని సిస్ట్రన్ ఫార్మా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో శనివారం రాత్రి ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. దీంతో పరిశ్రమలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న నగేష్‌తో పాటు మరో కార్మికుడు బాణోత్ మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.





## బీసీ రుణాల జాడేదీ?


**రుణం అందక నిరాశలో యువత**

**ఐదేళ్లుగా ఇదే తీరు**

**దరఖాస్తుదారులకు తప్పని ఎదురుచూపులు**

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకునేందుకు రుణాలిస్తామని బీసీ కార్పోరేషన్ ప్రకటించడంతో కొండంత ఆశతో యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. కొంత మందికి రుణాలు అందజేసి మిగతా వారికి నిలిపివేశారు. ఐదేళ్లుగా ఇదే తీరు కొనసాగుతుండడంతో నిరాశ చెందుతున్నారు. రుణం వస్తుందో రాదో తెలియక అయోమయస్థితిలో ఉన్నారు.

2 లో..



# ఐదు నిమిషాలు దాటితే నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)

సూచనలన్నీ జాగ్రత్తగా తెలుసుకుని సందేహాలుంటే చీఫ్ సూపరింటెండెంట్‌తో చర్చించాలి. బార్ కోడెడ్ ఓఎంఆర్‌లు, జవాబు పత్రాలు, అదనపు జవాబు పత్రాలు 8:45 గంటల వరకు కేటాయించిన గదుల్లోకి ఇన్విజిలేటర్లు తీసుకెళ్లాలి. పరీక్షా సమయంలో ఇన్విజిలేటర్లు కేటాయించిన గదుల్లోనే ఉండాలి తప్ప బయటకు రావడం, మాట్లాడడం చేయవద్దు. గదుల్లో కాగితపు ముక్కలు, పుస్తకాలు ఏమైనా ఉంటే తీసేయాలి. ఎవరైనా ఇంప్రెషన్‌కు పాల్పడితే చీఫ్ సూపరింటెండెండ్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలి. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. ఏ విద్యార్థి అయినా ప్రధాన సమాధాన పత్రాలను, అదనపు జవాబు పత్రాలు జత చేయకపోతే సీఎస్‌కు తెలియజేయాలి. ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే ఇన్విజిలేటర్లే భాద్యత వహించాల్సి ఉంటుంది. విద్యార్థి స్కాన్ చేసిన ఫోటో, సంతకంతో కూడిన కంప్యూటరైజ్డ్ హాల్‌టిక్కెట్, రోల్ సంఖ్య, పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, మీడియం, పుట్టుమచ్చలు, సబ్జెక్టుల పరీక్ష ల తేదీలు చెక్ చేయాలి. తన గదికి కేటాయించబడని విద్యార్థులను అనుమ తించవద్దు. ఇన్విజిలేటర్లు అవసరమైన చోట పూర్తి సంతకం చేయాలి. రూమ్‌లో కేటాయించిన సీట్లలో సరైన అభ్యర్థి ఉన్నాడో లేదా సరిచూడాలి. మెయిన్ ఆన్సర్ బుక్స్ వరుసగా ఇవ్వాలి. మెయిన్‌లో ముద్రించిన సూచన లను వివరించాలి. ఎక్కడా హాల్ టిక్కెట్ నెంబర్ రాయవద్దని విద్యార్థులకు తెలియజేయాలి. ప్రధాన జవాబు పత్రం, క్రమ సంఖ్యను, మ్యాప్ షీట్, బిట్ పేపర్‌పైన రాయమని చెప్పాలి. వీటన్నింటిని ఇన్విజిలేటర్ సంతకం చేసేటప్పుడు దృవీకరించుకోవాలి. ఓఎంఆర్ షీట్ పంపిణీ చేసేటప్పుడు ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలి. కరెక్టు ఓఎంఆర్‌ను పంపిణీ చేయాలి. అభ్యర్థి యొక్క రోల్ నెంబర్, పేరును చదివి ఇవ్వాలి. బార్ కోడెడ్ ఓఎంఆర్ షీట్ పార్టు-1లో ముద్రించిన ఎంట్రీలను చెక్ చేసుకోవాలి. బార్ కోడెడ్ ఓఎంఆర్ షీట్‌లను మెయిన్ ఆన్సర్ బుక్‌లెట్ పంచ్ హోల్‌కు కొ ంచెం దిగువన ఉంచాలి. ఇన్విజిలేటర్ ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి పిన్ చేయాలి. ఇన్విజిలేటర్లు పైన పేర్కొన్న పనిని 9:25 గంటల్లోపు పూర్తి చేసి ప్రశ్నాపత్రం 9:30 గంటలకు ఇవ్వాలి. అదనపు జవాబు పుస్తకాలను సీరియల్‌లో అవసరమైన వారికి పంపిణీ చేయాలి. పరీక్ష ముగిసే 10 నిమిషాల ముందు అభ్యర్థులకు సమయం సూచించాలి. ఓఎంఆర్ షీట్ పాడుచేయకూడదు. ఆ విధంగా చేస్తే ఓఎంఆర్‌లు స్కాన్ చేయబడవు. ఫలితం విత్‌హెల్డ్ కింద ఉంచాల్సి వస్తుంది. హాజరు పట్టికలో విద్యార్థి సంతకాన్ని తీసుకోవాలి. అన్నీ పేపర్లు వచ్చాయని అని నిర్ధా రించుకున్న తరువాతే విద్యార్థులను బయటకు పంపాలి. ఇన్విజిలేటర్లు ప్రధాన, అదనపు సమాధాన పత్రాలలో ఉపయోగించని ఖాళీ స్థలాలను కొట్టివేసి జవాబు పత్రం చివరి ఇన్విజిలేటర్లు ది ఎండ్ అని రాసి సంతకం చేయాలి. సమాధాన పత్రాలు, సంబంధిత ప్రొఫార్మాలు చీఫ్ సూపరిం టెం డెంట్ లకు అందజేయాలి. ఇన్విజిలేటరుల ఏ మాత్రం విధుల నిర్వహ ణలో నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదంటున్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందా లను నియమించారు. వారు ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహణ తీరు తెన్ను లను పర్యవేక్షిస్తారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటారు.

# బీసీ రుణాల జాడేదీ?

మండలంలోని బిసి కార్పోరేషన్ రాయితీ రుణాలకు అన్ని గ్రామాల నుండి వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ధరఖాస్తులను ఆహ్వానించారు. కేటగిరి-1లో లక్ష, కేటగిరి-2లో రూ. 2 లక్షలు, కేటగిరి-3లో రూ.3 లక్షలు అంత కంటే ఎక్కువ కేటాయించారు. కేటగిరిల వారీగా రాయితీ 80 శాతం వరకు నిర్ణయించారు. ఈ క్రమంలో మొదటి కేటగిరిలో ధరఖాస్తులకు లక్ష రూపాయలకు బదులుగా శతశాతం రాయితీతో రూ. 50 వేలు అందించాలని నిర్ణయించి బడ్జెట్ విడుదల చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల వారీగా సభలు పెట్టి అర్హులను గుర్తించారు. ఈ సభల్లో 1268 మంది ధరఖాస్తు చేసుకోగా 78 మందిని అర్హులుగా గుర్తించారు. వారి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు.

### 78 మందికి మాత్రమే పంపిణీ...

మండలంలో లక్ష రూపాయలు విలువైన యూనిట్ మంజూరుకు ధరఖాస్తు చేసుకున్న 78 మంది లబ్దిదారులకు రూ. 50 వేల యూనిట్లను పూర్తి రాయితీతో 2018, ఆగస్టులో అందజేశారు. అనంతరం మిగతా యూనిట్లకు సంబంధించి వరుస ఎన్నికలు రావడంతో ఆటంకం ఏర్పడి ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు విడుదల కాకపోపోవడంతో పంపిణీలో జాప్యం ఏర్పడింది. దీంతో ఇప్పటికీ 1190 మందికి ఎలాంటి రుణాలు అందక ఎదురుచూస్తున్నారు. గతంలో వార్షిక ప్రణాళిక ప్రకటించి రుణాలను అందజేసేవారు. ఐదేళ్లుగా ఆ ప్రస్తావన లేకుండా పోయింది. బీసీ రుణ పంపిణీకి ప్రభుత్వం నిధులువిడుదల చేయకపోవడం లబ్దిదారులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికైనా అందజేస్తే ఉపాధికి ఆసరా ఉంటుందని పలువురు కోరుతున్నారు. గతంలో ఏడాది, రెండేళ్లకొకసారి బీసీ కార్పోరేషన్ ద్వారా పంపిణీ చేసేవారు. ఐదేళ్లుగా పంపిణీకి బ్రేక్ పడడంతో రుణాల పంపిణీ ఉంటుందా లేదా అన్నది ధరఖాస్తు దారుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది.

### ఎటువంటి ఆదేశాలు రాలేదు: అల్లూరి పద్మ, ఎంపీడీవో, చిట్యాల



బీసీ రుణాల పంపిణీకి లబ్దిదారుల ఎంపిక నిర్వహించి 2018లో 78 మందికి అందజేశారు. నిధులు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడంతో మధ్యలోనే పంపిణీ నిలిచిపోయింది. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పంపిణీకి చర్యలు తీసుకుంటాం. దీనిపై ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదు.

### ఎప్పుడిస్తారో... అనేకసార్లు ధరఖాస్తు చేశాను: నార్సింగ్ వెంకటేష్‌గౌడ్, గుండ్రాంపల్లి



నేను బిఎస్సీ, బిఎడ్ పూర్తి చేసి ఉద్యోగావకాశాలు లేకపోవడంతో స్వంతంగా సెల్ పాయింట్ నిర్వహిస్తున్నాను. బీసీ రుణాల కోసం 2015 నుండి అనేక మార్లు ధరఖాస్తు చేసుకున్నాను. ఇప్పటి వరకు మంజూరు ఊసే లేదు. కొంత మందికి రుణాలు ఇచ్చి మిగతా వారికి ఆపేశారు. ఐదేళ్లు దాటిపోయినా రుణాలు ఇస్తారో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. మిగతా పథకాలు అమలు చేసినట్లే బీసీ కార్పోరేషన్ నిధులు ప్రతి యేటా కేటాయించి లబ్దిదారులకు పంపిణీ చేసి చేయూతనివ్వాలి. ఇలాంటి రుణాలు ఇవ్వడం వల్ల మాలాంటి నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

## -ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి

**గుండాల, ప్రభాతవార్త :**

సీఎం కేసిఆర్ ఒక్కరితో ఆవిర్భావించిన టీఆర్ఎస్ నేడు కొన్ని లక్షల మంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌గా ఎదిగిందని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గుండాల మండలం సుద్దాల గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. అంతకు మందు గ్రామంలో బోనాలు, డప్పుచప్పుళ్ళు, పటాకుల మోతతో గులాబీ శ్రేణులు భారీ ర్యాలీతో నేతలకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విఫ్ మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తున్నదని, దేశానికే ఆదర్శంగా మారిందని అన్నారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం మాత్రం నియంతృత్వ దోరణితో వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, ఎంపీపీ అమరావతి శోభన్, జడ్పీటీసీ కొల్కోండ లక్ష్మీరాములు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్‌లు దార సైదులు, బొంగు శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ గడ్డమీది పాండరి, మందడి రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గుడ ఉపేంద్ర రవి, సంఘీ బాలకృష్ణ, పాల అబ్బులు, యాస బాసిరెడ్డి పాయిలికవితా శ్రీనివాస్, బండారి సంధ్యారాణి శ్రీనివాస్, విజితారెడ్డి నాయకులు సింగారం ఉప్పలయ్య, చిందం ప్రకాష్ మోగులాల్, గడ్డమీద పరుశరామ్, గడ్డమీద మహోదయ్, తుమ్మ చిన్నప్పరెడ్డి, అంజిరెడ్డి, గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్, జంపాల కొమరయ్య, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, అట్టా రంజిత్‌రెడ్డి, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, పద్మనాభం రెడ్డి, ఊట్ల శ్రీనివాస్, జక్కుల భిక్షమయ్య మల్లయ్య, పురుగుల మచ్చగిరి, మొగిలిపాక రవి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, వంగూరి అనిల్, కారుపోతుల సాయి పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కోర్టును సందర్శించిన జిల్లా జడ్జీ బాల భాస్కర్

**చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని కోర్టును శనివారం జిల్లా జడ్జి బాల భాస్కర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా కోర్టులో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే విధంగా కోర్టులో భవిష్యత్తులో అదనపు కోర్టు ఫోక్స్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రెగ్యూలర్ ఆఫీసర్స్ ఉండే విధంగా ప్రయత్నిస్తామన్నారు. పూర్తి స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి కోర్టు పనులను సులభతరం చేస్తామన్నారు. అనంతరం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాద్యక్షలు తాడూరి పరమేష్, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి జెల్లా రమేష్, లైబ్రరీ కార్య దర్శి జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధి ఎ.స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తడక మో హన్, మక్తల్ నర్సింహా, బడుగు శ్రీకాంత్, ఎండి. ఖయ్యూం పాషా తదితరులున్నారు.

# గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలి:

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**



గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గొర్రెల పంపిణీ పథకంపై పలు సూచనలు చేశారు. ఇప్పటికే యాభై శాతం మందికి గొర్రెల పంపిణీ పూర్తయిందని మిగతా లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. 2017లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 52 నిబంధనలనే అనుసరిస్తూ ఈ పథకాన్ని అమలు చేయాలని సూచించారు. ఇంకనూ ప్రభుత్వం ఏవైనా కొత్త నిబంధనలను అమలు చేయదలిస్తే వాటికి సంబంధించిన మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మేలు రకానికి చెందిన గొర్రెలు కొనుగోలు చేయడానికి సమర్థులైన జిల్లా అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డబుల్ బెడ్‌రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, జీవో నెం.లు 58,59,76,118 అమలు తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో ఇవి మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. కంటి వెలుగు శిభిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని సిఎస్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 58,59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాయని, కటాఫ్ తేది 2020 జూన్ 02 వరకు పొడగించి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59లో తిరస్కరణకు గురైన దరఖాస్తులు మరోసారి రివ్యూ చేసుకొని నూతన నిబందనల ప్రకారం అర్హత సాధించే వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బూ గుప్తా, భాస్కర్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

ఏర్పాట్లపై జిల్లా ఎస్.పి అపూర్వరావుతో కలిసి, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల బి.సి. సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్, కులాల, షెడ్యూల్డ్ తెగల, బిసి యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో ప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధికారుల సమన్వయంతో ఎక్కడ లోటుపాట్లకు తావు లేకుండా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం తరపున అవసరమైన ఆహ్వానాలు, వేదికలు, టెంట్లు, సౌండ్ సిస్టం, విగ్రహాల వద్ద పూల అలంకరణ, పూలదండలు, చైర్లు, మంచినీరు, ఇతర అన్ని మౌలిక సౌకర్యాలను అధికార యంత్రాంగం ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఉత్సవాలను జిల్లా కేంద్రం, డివిజన్ మండలస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. జయంతి ఉత్సవాలలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అదేవిధంగా ఎస్.సి, ఎస్.టి. బి.సి. సంఘాల తరపున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలని సంబంధిత ప్రతినిధులను ఆయన కోరారు. షెడ్యూల్డు కులాలు అభివృద్ధి శాఖ, బి.సి. సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విధిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎస్.పి.అపూర్వరావు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు పోలీస్ శాఖ నుండి బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎస్.సి, ఎస్.టి అట్రాసిటి కేసులు విషయంలో అన్ని పోలీస్ స్టేషన్లకు సూచనలు జారీ చేస్తామని ఆమె అన్నారు. కులాల మధ్య తారతమ్య బేదాలు తలెత్తకుండా గ్రామాలలో పోలీసులు పని చేసేలా కృషి చేస్తానని ఆమె వివరించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్.డి.ఓ జయచంద్రరెడ్డి, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సల్మాభాను, బి.సి. సంక్షేమ అధికారి పుష్పలత, ఎస్.సి., ఎస్.టి, బి.సి. సంఘాల ప్రతినిధులు బొర్రా సుధాకర్, చొల్లేటి ప్రభాకర్ (రిటైర్డ్ ఐఎఎస్ అధికారి) కత్తుల షణ్ముఖ, కొండేటి వెంకట్, పాలడుగు నాగార్జున, నూనె వెంకటస్వామి, గోలి ఏడుకొండలు, పెరిక ఉమామహేశ్వర్, బకరం శ్రీనివాస్, చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మినారాయణ, పెరిక సంహితరాణి, కత్తుల మహేశ్వర్, కత్తుల జగన్, రంగాపూర్ యాదయ్య, కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, వైద్యులు సత్యనారాయణ, రుద్రాక్షి వెంకన్న, మారుపాక నరేందర్, అద్దంకి రవీందర్, రేఖల సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిచే విధంగా ఉన్న ట్రిపుల్ ఆర్‌ను నిర్మించొద్దు : మానవ హక్కుల వేధిక



*చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో అధికారులు బలవంతగా చేపట్టిన భూ సర్వేను వెంటనే నిలుపుదల చేయాలని మానవ హక్కుల వేధిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణం మూలంగా చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో భూ నిర్వాసితులుగా అవుతున్న గ్రామాలైన ఎస్.లింగోటం, తాళ్లసింగారం, నేలపట్ల, గోకారం, వర్కట్‌పల్లి, కుంట్లగూడెం, మందోళ్లగూడెం తదితర గ్రామాల్లో శనివారం పర్యటించారు. అనతంరం స్థానిక వ్యవసాయ మార్టెక్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము పర్యటించిన గ్రామాల్లో సాగుకు యోగ్యమైన మూసీ కాలువ కలిగి పచ్చటి పంట పొలాలను సాగు చేస్తున్న దృష్యాలు కన్పించాయన్నారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా ఏకపోంగా అధికారులు దురుసుగా ప్రవర్తించి భూ సేకరణ చేయడం దారుణమన్నారు. ప్రజల సమక్షంలో సభలను ఏర్పాటు చేసి రోడ్డు నిరా మ్రణ ప్రాదాన్యతను వివరించిన తర్వాతే భూ సేకరణ చేపట్టాలన్నారు. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్డు ప్రధాన పట్టణాలను అనుసందానం చేస్తూ ఏర్పాటు చేశారని, ఇక ట్రిపుల్ ఆర్ ఏర్పాటు మూలంగా రైతులు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈవన్‌కుమార్, జి.మోహన్, సిహెచ్.గురువయ్య, వీరస్వామి, ప్రసాద్, రోహిత్, బాలయ్య, కిరన్మయి, పాండురంగా, దశరథ తదితరులున్నారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు రక్తపరీక్షలు



*మాడ్గులపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

పోషకాహారం తీసుకోవడంతోనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మాడ్గులపల్లి ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, తహాశీల్దార్ శివశంకర్‌లు అన్నారు. మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని అగామోత్కూరు సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, పప్పు ధాన్యాలు, వేరేశనగ, నువ్వులను దినసరి ఆహారంలో తీసుకొని రోగనిరోధకశక్తిని పెంచుకోవాలన్నారు. మార్కెట్‌లో లభించే జంక్ ఫుడ్స్ పిజ్జా బర్గర్ నూడిల్స్‌కి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాంసాహారం తగ్గించి మంచి పోషక విలువలుగల చిరుధాన్యాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కిషోర బాలికలు తమచుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సుచరిత తెలిపారు. పోషణపక్వాడ కార్యక్రమంలో భాగంగా కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు వైద్యసిబ్బందితో వైద్య ఆరోగ్య రక్తపరీక్షలు నిర్వహించి బలహీనంగా ఉన్న బాలికలకు ఐరన్ మాత్రలు సిరఫ్‌లు అందజేశారు. కిషోరబాలికలు గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తుందని బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు రజిని, నాగమణిలు మాట్లాడుతూ ఐరన్ పుష్కలంగా లభించే పదార్థాలు, ఆకు కూరలు, కూరగాయలు పాలు, పండ్లతో పాటు చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, మినుములు, కొర్రలు, అరికెలు, సామలు మొదలైన పదార్థాలు ఆహారంగా తీసుకొని మాతృశిశు మరణాల సంఖ్యను తగ్గించి ప్రపంచానికి ఆరోగ్యవంతమైన శిశువులను అందించాలని కోరారు. అనంతరం కస్తూరిబా పాఠశాలలోని కిషోరబాలికలకు అవగాహన కల్పించేందుకు పౌష్టికాహారం లభించేగాను ఆకుకూరలు, పండ్లు, పాలు, చిరుధాన్యాలు మొదలైన పదార్థాలతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమలో కెజిబివి ఎస్ఓ వసంతకుమారి, పోషణ అభియాన్ బిసి రమణి, పిహెచ్ఎన్ పద్మ, ఎల్‌టి శ్రీను, కస్తూరిబా స్టాఫ్, అంగన్‌వాడీ టీచర్లు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు రక్త పరీక్షలు, ఐరన్ మాత్రల పంపిణీ



*అడవిదేవులపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

పోషణ్ పక్వాడాలో భాగంగా శనివారం మండలపరిధిలోని అంగన్‌వాడీకేం ద్రం-2 నందు కిశోర బాలికలకు, గరి ్భణీ స్త్రీలకు ఎఎన్ఎం జానకిచే రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బాలాజీనాయక్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తుందని, కావున వీరు ఎక్కువగా ఐరన్, కాల్షియం పుష్కలంగా లభించే ఆహారపదార్ధాలు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు,పండ్లతో పాటు చిరుధానా ్యలైన రాగులు, సజ ్జలు, జొన్నలు, మినుములు, కొర్రలు, అరికెలు మొదలగు వాటిని ఆహారంగా తీసుకొని మాతృ, శిశు మరణాలు తగి ్గంచాలని కోరారు. అనంతరం గ్రామసర్పంచ్ మర్రెడ్డి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం ఎంత ముఖ్యమో, బాల్య వివాహాలు నిర్మూలించడం కూడా ముఖ్యమని, బాల్య వివాహాల వలన కూడా రక్తహీనతకు గురవుతున్నారని వివరించారు. అనంతరం ఎంపిడివో షరీఫ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రా లలో ప్రభుత్వం చేపట్టిన ఆ రో గ్య ల క్ష్మి వ ధ క ం, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకుంటే రక్తహీనత ను నిర్మూలించవచ్చని అన్నారు. తదుపరి ఎంపిపి బాలాజీనాయక్, సర్పంచ్ మర్రెడ్డి, ఎంపిడివో షరీఫ్ చేతుల మీ దుగా కిశోర బాలికలకు ఐరన్, కాల్షియం మాత్రలు, సిరప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, గర్భిణీలు, కిశోర బాలికలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలగం బలం

### అక్రమ కేసులకు బిఎల్ఆర్ బ్రదర్స్ భయపడేదిలేదు

### కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గడపగడపకు తీసుకొని వెళ్లాలి

### 6వరోజు హాత్ సే హాత్ జోడోయాత్రలో బిఎల్ఆర్

*మాడ్గులపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



నాడు భారతదేశ స్వాతంత్ర్యం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నేడు కోట్లాదిమంది దేశప్రజల సంపదను కొంతమందికి ధారాదత్తం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామం నుంచి హాత్ సే మాత్ జోడో యాత్రను ప్రారంభించి ఇస్కబావిగూడెం గంద్రవానిగూడెం, కుక్కడం, చింతలగూడెం మీదుగా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం చేరుకొని రాత్రి వేములపల్లి మండల కేంద్రంలో బాసచేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని బిఎల్ఆర్ పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. మిర్యాలగూడలో అధికారపార్టీ ఆగడాలు ఆగడం లేదని బిఎల్ఆర్ బ్రదర్స్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అవాకులు చవాకులు వెళ్తున్నారన్నారు. అధికారం ముసుగులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతిని బంధుప్రీతిని నియోజకవర్గ ప్రజలకు వివరిస్తామన్నారు. రానున్న రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలని కాంగ్రెస్ పార్టీ బలం బలగం కార్యకర్తలు మాత్రమేనని ఆయన అన్నారు. కష్టపడి పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేసే ప్రతి ఒక్కరికి బిఎల్ఆర్ బ్రదర్స్ కంటికిరెప్పల కాపాడుకొని కడుపులో దాచుకుంటున్నామన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో మాడ్గులపల్లి జడ్పిటిసి పుల్లెం సైదులు, వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్‌రావు, యల్లారెడ్డి, దామరచర్ల మండలం వీర్లపాలెం, గ్రామ పంచాయితీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, తోపుచర్ల గంద్రవానిగూడెం సర్పంచులు మంగ యాదగిరి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, చింతకుంట్ల వెంకటరెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి గమిని నిరంజన్, కట్టా శ్రీనివాసరెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, మంచికంటి నాగిరెడ్డి, జగన్‌రెడ్డి, కల్లూరి వెంకటరెడ్డి, మొల్లాల కరుణఅమృతారెడ్డి, మడ్డి సుధాకర్ గౌడ్, పుట్ట రాజయ్య, బీరెడ్డ సైదిరెడ్డి, సామ వెంకన్న, షేక్ లతీఫ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి

*మాడ్గులపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు వరమని మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామపంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి అన్నారు. పాములపాడు గ్రామానికి చెందిన కూసుకుంట్ల ఈరమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గ్రామ పంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో ముఖ్యమ ంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.40వేల 500విలువగల చెక్కును శనివారం సర్పంచ్ చేతిమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేషనల్ హ్యూమన్ రైట్స్ కన్స్యూమర్ సెల్ జిల్లా కార్యవర్గం



తుంగతుర్తి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన తడకమల్ల రవికుమార్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కన్స్యూమర్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికలకు సహకరించిన మంగళపల్లి హుస్సేన్‌కు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయండి



తుంగతుర్తి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 4, 5న జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటుపాక ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బీయన్ రమేష్ మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇరుగు మురళి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిటపాక ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతు పార్లమెంట్ సమావేశాల్లో అనేక బిల్లులకు చట్టభద్దత కల్పించిన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టించి చట్టబద్దత కల్పించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలేపాక వెంకన్నమాదిగ, జాజుగల్ల శ్రీనివాస్, పుల్లూరు వెంకన్న,కమలాకర్, రమేస్, శ్రీకాంత్, అంజయ్య, రాములు పాల్గొన్నారు.

## అంబానీ, అధానీలకు ప్రజా సంపదను దోచిపెడుతున్న నరేంద్రమోడీ

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):




దేశ ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబానీ, అదానిలకు ప్రజా సంపదను అక్రమంగా దోచిపెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం సిఐటీయు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచార జాత మండల పరిధిలోని కోట పహాడ్, తుమ్మల పెన్‌పహాడ్, దాచారం, ఏపూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వానికి నిలదీయడం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాంబాబు, సీఐటీయు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మీ, మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, బోయిళ్ల సాంబయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి, నాయకులు ఎరుకల సైదులు, పెండెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాములు జీవితం బావితరాలకు ఆదర్శం



ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

లింగంపల్లి రాములు ప్రజా సంక్షేమం కోసం చేసిన ఉద్యమాలు నేటి తరానికి ఆదర్శమని కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. శనివారం ఆత్మకూర్‌ఎస్ మండలం కందగట్ల గ్రామం లో అమరుడు లింగంపల్లి రాములు స్థూపం వద్ద ఎంసీపీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్‌కే నజీర్ అధ్యక్షత జరిగిన 6వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేసిన రాములు విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై బీమిరెడ్డి, ఓంకార్ నాయకత్వం లో ఎర్రజెండా చేతపట్టి నిరంతరం ప్రజాసమస్యలకై పోరాటం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాములు స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఏపూర్ సోమన్న, వీరపాపయ్య, పేద నర్సయ్య, బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, ఒంకార్ వీరయ్య, రాజు, సంతోష్, రేణుక, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు నిర్వహించాలి

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు వత్తిడి లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఎంఈఓ ధారాసింగ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని నెమ్మికల్ జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో జరిగిన పరీక్షా నిర్వహణలో పాల్గొనే అధికారుల ఇన్విజిలేటర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలలో 460 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. జిరాక్స్ సెంటర్స్ మూసివేయనున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్స్ పూర్తిగా నిషేదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిడెంట్లు శివయ్య, బాషీత్ శంకర్ నాయక్, వెంకన్న, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ శ్రీదేవి, శ్రీనివాస్, జాను, శ్రీనివాస్ ఇన్విజిలేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

విద్యార్థులు విద్యాభ్యాసంతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందగట్ల ప్రధానోపాధ్యాయులు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సుధాకర్ ఇరిగేషన్ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ సభ్యులు కందాల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



ఆలేరు, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

ఆలేరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు పూల శ్రవణ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన యువజన విభాగం సమావేశంలో ఈ సందర్భంగా పూల శ్రవణ్ మాట్లాడుతూ రేపు దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, తదితరులు ముఖ్యఅతిథిలుగా హాజరవుతారని చెప్పారు. అధిక సంఖ్యలో బీఆర్ఎస్ యువజన నాయకులు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 6వ యూత్ పట్టణ ఉపాధ్యక్షులు దొంతుల ఎల్లేష్, కమిటీకార చింటూ, 6వ యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, ఎస్‌కే మహమూద్, సంగి నాగరాజు, వస్పరి సతీష్, అశోక్, రాయపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ తోటల సాగుతో నికర ఆదాయం



అర్వపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

నీటి వసతి గల రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసినట్లయితే నికర ఆదాయం పొందవచ్చునని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ తెలంగాణ డివిజన్ మేనేజర్ బి. యాదగిరి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆడివేముల, వేల్పుచర్ల గ్రామాల్లో సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు చేస్తే మంచి ఆదాయం ఉంటుందని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆసక్తి కలిగిన రైతులు వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ వారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ జె. హరీష్, ప్రాంతీయ అధికారులు వి. శశికుమార్, రంగు ముత్యంరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యక్షేత్రాన్ని దర్శించిన నవోదయ పాఠశాల విద్యార్థులు



అర్వపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

మండల పరిధిలో తిమ్మాపురం శివారులోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ క్షేత్రాన్ని శనివారం సూర్యాపేట జిల్లాలో ఉన్నటువంటి నవోదయ పాఠశాల విద్యార్థులు దర్శించుకున్నారు. అనంతరం క్షేత్ర వ్యవస్థాపకులు కరులపాటి జనార్ధన్‌రెడ్డిని కలిసి దేవాలయ విశిష్టతను, ఆలయ నిర్మాణ విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం



తుంగతుర్తి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

కార్మికుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షులు చర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భవన నిర్మాణం కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు కార్మికులకు భీమా సౌకర్యం కల్పించిందన్నారు. అభివృద్ధి సంక్షేమ భీమా పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా దిశ నిర్దేశం చేస్తూ ఎల్లవేళలా వారికి సహాయ సహకారాలను అందిస్తున్న ఘనత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ భవన నిర్మాణ యూనియన్ అధ్యక్షులు బొంకూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకన్న, మండల ఆటో యూనియన్ అధ్యక్షులు మోహన్లాల్, తూము వెంకట్ యాదవ్, హన్మంతు నాయక్, పి. రాజేష్, యాదగిరి, నరసింహా, సోమన్న, వీరన్న, రామచంద్రు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చు

తుంగతుర్తి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):

విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చని హ్యూమన్ రైట్స్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ బాధ్యులు గునిగంటి సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సామాగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరే తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*

కార్పోరేట్ శక్తులకు పెద్ద పీట వేస్తూ దేశ సంపదను అదాని, అంబానీలకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి సైదులు అన్నారు. శనివారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచార జాతర తిరుమలగిరి పట్టణానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేక పోయిందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలని చెప్పి ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలు ఊడగొడుతున్నారని నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం అంతకంటే ముందు పెద్ద నోట్లను ముద్రించి అవినీతికి పెద్ద ఎత్తున తెర లేపిందని ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలు తీసుకవచ్చి అభాసుపాలైందని విమర్శించారు. ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాబోయే రోజులలో ప్రజలు మరింత ఇక్కట్ల పాలవుతారని ఆయన అన్నారు. ఈ నెల 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు మిట్టపల్లి లక్ష్మి, సోమయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

*అర్వపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే అంశమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూరత్ కోర్టు ఇచ్చిన గడువును కాదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంత హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన విమర్శించారు. సూరత్ కోర్టు నెల రోజుల వరకు హైకోర్టుకు వెళ్లవచ్చని అవకాశం ఇవ్వగా, అదాని వ్యవహారంపై ప్రజలను తప్పుతోవ పట్టించేందుకే బీజేపీ ప్రభుత్వం కుటీల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దీనిపై రాజకీయంగా న్యాయం రంగా పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉంటుందని, మా నాయకులు రాహుల్ గాంధీకి వెన్ను దన్నుగా మేమందరం నిలుస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టి కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసి మాకు న్యాయం జరిగే వరకు పోరాడడానికి వెనకాడమని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీగనసీర్‌గౌడ్, పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ

*నూతనకల్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*



రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే అంశమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూరత్ కోర్టు ఇచ్చిన గడువును కాదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంత హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన విమర్శించారు. సూరత్ కోర్టు నెల రోజుల వరకు హైకోర్టుకు వెళ్లవచ్చని అవకాశం ఇవ్వగా, అదాని వ్యవహారంపై ప్రజలను తప్పుతోవ పట్టించేందుకే బీజేపీ ప్రభుత్వం కుటీల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దీనిపై రాజకీయంగా న్యాయపరంగా పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉంటుందని, మా నాయకులు రాహుల్ గాంధీకి వెన్ను దన్నుగా మేమందరం నిలుస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టి కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసి మాకు న్యాయం జరిగే వరకు పోరాడడానికి వెనకాడమని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, జటంగి గణేష్‌యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సారథుల ప్రచారం



*మోతె, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రచారం నిర్వహిస్తున్నట్లు కూడలి సర్పంచ్ పోనుగోటి నర్సింహారావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కూడలి గ్రామంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించే విధంగా చేయాలని ఇంకా లబ్దిదారులకు పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ మేడిపల్లి వేణు, పల్లెల లక్ష్మీణ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లె రాము, గడ్డం ఉదయ్, కాటి నాగరాజు, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, పోతరాజు, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

*సూర్యాపేట, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*



ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. శనివారం ఉదయం వెబెక్స్ ద్వారా పదవ తరగతి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అసరమైన డ్యూయల్ డెస్కులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



*మోతె, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

మోతె మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి శీలం సైదులు యాదవ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, యూత్ మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దేవుల నాయక్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు మిక్కిలినేని సతీష్‌బాబు, మాజీ జెడ్‌పీటీసీ నవిలే పుష్ప, రామకోటయ్య, నవీన్, పొడవంగి వేణు, చాట్ల ప్రభంజనం, గుండెబోయిన ముఖేష్, కోడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం వారోత్సవాలు

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిరు ధాన్యాలలో పోషకాలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఆరోగ్యమైన పిల్లలు వయసు తగిన బరువు ఎత్తు ఉన్న పిల్లలకు పోషణ పఖ్వాడ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కైరునిస, ఏఎన్ఎం మాధవి, అంగనివాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*

రేపటి నుండి 13వ తేది వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని మండల విద్యాధికారి శాంతయ్య తెలిపారు. శనివారం పరీక్ష కేంద్రాలను పరిశీలించి మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో 630 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160, వశిష్టలో 160, ఫాతిమా స్కూల్లో 160, కృష్ణవేణిలో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష సమయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటుందని విద్యార్థులు 8.30 వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## బిజెపి మహిళ మోర్చ సమావేశం



*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బిజెపి మహిళ మోర్చ తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. తమిళనాడు మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర మహిళ మోర్చ ఇన్‌చార్జి నంద్య శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలందరు రాజకీయాలలో రాణించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పథకాలన్నింటిని గ్రామాల్లోని మహిళలందరికి వివరించాలని సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను మహిళల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు బుర్ర శకుంతల, జిల్లా మహిళ మోర్చ ఇన్‌చార్జి కరకం పణితి, జిల్లా కార్యదర్శులు సంతానలక్ష్మి, శనిగని ప్రమీల, వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి జెరిపోతుల శోభరాణి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మారెడ్డి, స్థానిక నాయకురాళ్లు ఈదునూరి జ్యోతి, మంజులరెడ్డి, జ్యోతి, ధనలక్ష్మి, మమత, స్రవంతి, మాధవి, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడెం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలపై అవగాహన

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో భవన నిర్మాణ, హమాలీ, డ్రైవర్స్ కార్మికులతో రాష్ట్ర కార్మిక సంక్షేమ బీమా పథకాలపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ కెవి నియోజకవర్గ బాధ్యులు గొడిచెర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ బీమా పథకాలు నియోజకవర్గంలో అర్హులైన కార్మికు లందరికి అందేవిధంగా చూడాలని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ నెల 16న గ్రామాలల్లో అన్ని రంగాలకు చెందిన కార్మికులతో సమావేశం ఉంటుందని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంల సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, రమేష్, శ్రీను, వెంకట్, సోమయ్య, రామారావు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని జయప్రదం చేయండి: సిఐటియు



చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పోరేట్, మతోన్మాద అనుకూల విధానాలను ,రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని, ఎప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో చలోఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల ,వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు.ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాటాల వల్ల కేంద్రం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, సంవత్సరం తరువాత దొడ్డిదారిన అవే విధానాలను అమలు చేస్తుందని కేంద్రం ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలపై పన్నులు వేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు,రాయితీలు ఇస్తూ దేశ సంపదను దోచుకుంటుందని అన్నారు. మోడి సర్కారును గద్దె దించితేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయి, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు కనీస మద్దతు ధర సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాశం లింగయ్య, కర్నాటి యాదయ్య, నాగటి బాస్కర్, కావలి లింగస్వామి, పులకరం యాదయ్య, గాలెంక నరేష్, సాయం శివ, పిట్టల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం



చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలోఐసిడిఎస్ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఏ సిడిపివో వెంకటమ్మ మాట్లాడుతూ కిషోరబాలికలలో రక్త హీనత ఉందని , అలాంటి వారు ఆహారంలో చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, ఆకుకూరలు,రోజువారి ఆహారంగా తీసుకోవాలని సూచించారు. అదేవిదంగా మొలకలు, పల్లిపట్టీలు,రాగిజావ, పండ్లు మొదలైన పదార్థాలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ రక్త హీనతలేని ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, డాక్టర్ రాజు, ఎఎన్ఎం మొహబూబ్, ల్యాబ్ టెక్నిషియన్ సతీష్, అంగన్వాడి టీచర్లు సునీత,కేదారి మనెమ్మ, సునీత, విజయనిర్మల జగదీశ్వరి, సునీత, అస్మాబేగం,ఆశావర్కర్లు వేదవతి, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మ మృతి బాధాకరం



మోతె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మేదరమెట్ల సావిత్రమ్మ మృతి భాదరకమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మోతె మండలం అన్నారిగూడెం గ్రామానికి చెందిన మేదరమెట్ల సావిత్రమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, సొసైటి చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, శ్రీదర్‌రెడ్డి, నాయకులు మిక్కిలినేని సతీష్, రామకోటి, యువత అధ్యక్షులు పాషా, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, దేవుల, ఎంపీటీసీ బాబు, గుల్ల శ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు రవి, నూకల మదుసుదన్‌రెడ్డి, గుండాల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ కోసం రెండోవ రోజు దీక్ష



ఆలేరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఆలేరు రైల్వే అండర్ పాస్ అసంపూర్తి నిర్మాణం సాధనకై బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు చేపట్టారు. శనివారం దీక్షలో బీజేపీ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, ఉపాధ్యక్షులు పగడాల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్‌గౌడ్, సయ్యద్ అఫ్జల్‌లు ఒక్కరోజు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలోఓ నాయకులు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, అండర్ పాస్ సాధన కోఆర్డినేటర్ బందెల సుభాష్, ఉపాధ్యక్షులు జట్టా సిద్దులు, కల్లెం రాజు, ఎనగందుల కుడికాల మురళి, ఎస్ఆర్ హరికృష్ణ, పత్తి రాములు, అయిలి సందీఫ్, కటకం వెంకటేష్, ఎగ్గిడి శ్రీనివాస్, వాసం హరిబాబు, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికే ఎన్ఎస్ఎస్ శిబిరాలు

అలగడప(మిర్యాలగూడరూరల్),ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ఉన్నత చదువులు అభ్యసిసు ్తన్న విద్యార్థు లు తరగతి గదులో ్ల బోధించే అంశాలే కాకుండా సామాజికస్పృహా కలిగిన పలు అంశాలను ఎన్ఎస్ఎస్ శిబిరాల దా ్వరా తెలుసుకోవచ్చ ్చనని కెఎన్ఎం డిగ్రీకళాశాల ప్రిన్ ్సపల్ డాక్టర్ బిక్షమయ్య అన్నారు.గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కళాశాల అధ ్వర్యంలో మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో నిర ్వహిసు ్తన్న ప్రత్యేక క్యాంపులో భాగంగా శనివారం హరితహారం, పారిశుధ ్య కార్యక్రమాలు చేపట్టి యువతకు సమాజ, వ్యకి ్తగత బాధ్యతలపై అవగాహన కలి ్పంచారు. 15 నుండి 29 ఏళ్ల వయసు ్న గల యువతపై సర్వే ్వ నిర ్వహించి యువత ఉపాధి అధికారిక విద్యపై రూపొందించిన ప్రశ్నావలి దా ్వరా సేకరించిన డేటా ప్రభుత్వా ్వనికి ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలో ్ల చేసిన పరిశోధనలపై వాలంటీర్ ్లను క్రియాశీలకంగా పాలో ్గనేలా చేయడంతో వ్యక్తు ్తలకు, సమాజానికి ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జొన్నలగడ్డ ్డ నరేందర్‌రెడ్డి , అకాడమిక్ కో-ఆర్డి ్నేటర్, అధ్యాపకులు వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రాని ్సస్, రమేష్, అహ్మద్, వాలంటీర్లు ్ల తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టీ ్టసి బస్సులను నమ్ముకున్న ప్రయాణికులకు కొందరి డ్రైవర్ల అజాగ్రత ్త, నిర ్లక్ష్య డ్రైయింగ్‌తో ప్రమాదాలు జరిగే అవకాశముందని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీరాం యూత్ ఫౌండేషన్ సభ్యులు శనివారం స్థా ్థనిక డిపో కార్యాల యంలో ఫిర్యాదు చేశారు. అజయ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డిపోకు చెందిన ఎపి29జడ్ 2278 నెంబర్ గల బసు ్స మిర్యాలగూడ నుండి విజయ వాడ వెళ ్తుండగా డ్రైవర్ నిర ్లక్ష్యంగా,అజాగ్రత ్తగా బసు ్సను నడప ంతో అవంతీపురం సమీపంలో పలు చోట ్ల ప్రమాదాలు చోటు చేసేందుకు విధంగా నడపడంతో ప్రమాదాలు తప ్పయన్నారు. ఆయన వెంట వివేకానందరెడ్డి ,విజయ్,మనోజ్,రోమన్,రాజీవ్,యశ ్వంత్, సాయిలున్నారు.

## చిరుధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

చిరుధాన్యాల వినియోగంతో సంపూర ్ణ ఆరోగ్యమని జిలా ్ల రోగనిరోధకాధికారి జమీర్ అన్నారు. ఐసిడిఎస్ అధ ్వర్యంలో నిర ్వహిసు ్తన్న పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట ్టణంలోని గాంధీనగర్, చైతన్యనగర్, బంగారుగడ ్డ, నందిపాడ్ అంగన్‌వాడీ కేంద్రాలో ్ల నిర ్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఆయన మాటా ్లడుతూ చిరుధాన్యాలతో శరీర నిర్మాణం, ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అధికంగా ఉంటాయని, వాటితో పాటు తాజా ఆకుకూరలు, పండ ్లతో రోగనిరోధక శకి ్తని పెంచడంతో పాటు రక ్తహీనత లేకుండా చూడవచ ్చన్నారు. ఈ కార ్యక్రమంలో వైద్యులు డాక్టర్ సిహెచ్ పద్మ, లక్ష్మీప్రసన్న, కౌని ్సలర్లు కొమ్ము శ్రీనివాస్, సాదెకబేగం, జయలక్ష్మిజలేందర్‌రెడ్డి ్డ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ్ల రేవతి, మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలింతలు, గర్భిణీలు, కిశోర

## వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లు



చింతపల్లి ,1ఏప్రిల్,ప్రభాతవార్త: మండలంలోని దేన్యతండా పరిధిలోని గాసిరం తండాకు చెందిన వాంకుడోతు అంజమ్మ, రామావత్ దస్లీ ,రామావత్ చావాలిలకు శనివారం వడ్త్య దేవేందర్ నాయక్ సహకారంతో ఉచిత బస్‌పాస్‌లను దేవేందర్ యువసేన ఆధ్వర్యంలో చింతకుంట్ల రాకేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ ప్రజా సేవలో ముందుండే దేవేందర్ నాయక్ చింతపల్లి మండలంలోని వికలాంగుల పేదరికాన్ని గుర్తించి వారికి ఉచిత బస్‌పాసులు అందించారని అన్నారు. విశాల దృక్పదంతో ఆయన ప్రారంభించిన అనేక సేవాకార్యక్రమాలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ యువసేన నాయకులు మాదగోని కృష్ణగౌడ్, కోన్‌రెడ్డి సోమలింగం, రమావత్ బాస్కర్, రామావత్ ప్రతాప్, రామావత్ నరేష్, గ్రామ యువకులు ,తదితరులు ఉన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ముత్తు



చింతపల్లి ,1ఏప్రిల్,ప్రభాతవార్త: బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హరిజనాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ ,వాలీబాల్ టోర్నమెంటు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టోర్నమెంటును ప్రారంభించారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడంలో,అదేవిదంగా క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెన్నపాక నరేష్, కమిటి సభ్యులు ,మాజీ అధ్యక్షుడు ,గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలి

**- మేళ్ళచెరువులో 4 కేంద్రాలు, 744మంది విద్యార్థులు**



మేళ్ళచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం 10వ తరగతి 4 పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంఈవో సైదానాయక్, ఎస్ఐ సురేష్‌యాదవ్, ఎంపివో వీరయ్య పరిశీలించారు. పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200మంది, శాంతి పాఠశాలలో 200మంది, కృషి పాఠశాలలో 178మంది, అభ్యాస్ పాఠశాలలో 166మంది మొత్తం 4 కేంద్రాలలో 744మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు, సిసి కెమెరాలు, ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం , టాయ్‌లెట్ల సౌకర్యం, వైద్యసౌకర్యం ఏర్పాటు చేశామని, 4 కేంద్రాలకు నలుగురు ఛీఫ్ సూపరిండెంట్లు, నలుగురు డిపార్టమెంట్ అధికారులు, 44మంది ఇన్విజిలేటర్లు పరీక్ష నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఛీఫ్ సూపరిండెంట్లు, డిపార్టమెంట్ అధికారులు, పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మేళ్ళచెరువులో 4వ తేది నుండి శ్రీవెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

మేళ్ళచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటిల, అభివృద్ధి కమిటీల భక్తుల సమావేశంలో సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, భానుకిరణ్‌శర్మలు మాట్లాడుతూ ఈనెల 4వతేది మంగళవారం నుండి 6వ తేది గురువారం వరకు శ్రీవెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు, శ్రీలక్ష్మీనర్సింహస్వామివారి 7వ వార్షికోత్సవాలు భారీ స్థాయిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని గ్రామ ప్రజల తా బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి, అమ్మవారి దయ, అనుగ్రహం పొందాలని కోరారు. 4వ తేది మంగళవారం విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, దీపారాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, వాస్తుహోమములు, ధ్వజారోహణము, గరుడగజేలు, బలిహరణ, స్వామివారిని పెండ్లి కుమారుని, అమ్మవారిని పెండ్లి కూతురిని చేయుట, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి నాట్యకళామండలి వారిచే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన, 5వ తేది బుధవారం నవ నరసింహ హోమములు, లక్ష్మిగణపతి హోమములు, గ్రామోత్సవం, ఎదుర్కోళ్ళ ఉత్సవం, కళ్యాణ మహోత్సవము, 6వ తేది గురువారం వసంతోత్సవం, చక్రస్నానం, మహపూర్ణాహుతి, ధ్వజా అవరోహణ, ద్వాదశప్రదక్షణములు, 12 రకాల ప్రసాదముల నివేదన, ముత్తవరపు హరిబాబు రమాదేవి దంపతులచే భక్తులందరికి అన్నప్రసాదములు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో సహకరించి ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సింహచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయశర్మ,శివ విష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ,పాల్గొన్నారు.

# ఇన్‌స్పెక్టర్ నుండి అసిస్టెంట్ కమాండెంట్‌గా చౌటపల్లివాసికి పదోన్నతి

మఠంపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కోట కృష్ణయ్య ఇన్‌స్పెక్టర్ నుండి అసిస్టెంట్ కమాండెంట్‌గా పదోన్నతిపొందారు. దీంతో మండలానికి చెందిన పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. మండలకేంద్రంలో 10వ తరగతి వరకు చదువుకొని ఇంటర్మీడియట్ హుజూర్‌నగర్‌లో చదివి, బిఎస్సీ కోదాడలో పూర్తి చేశారు. 2010 సంవత్సరంలో ఎస్‌పిఎఫ్ ఎస్ఐగా కొలువు సాధించి తర్వాత ఇన్‌స్పెక్టర్‌గా 2017లో పదోన్నతి పొంది తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ట్రైనింగ్ అకాడమి నందు విధులు నిర్వహించారు. ప్రస్తుతం కెటిపిఎస్ పాల్వంచలో ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ట్రైనింగ్ అకాడమి హైదరాబాద్ వైస్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఎంపి ఉత్తమ్ వివాహ వేడుకల సందర్భంగా బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ




మేళ్ళచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులోగల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి పెండ్లిరోజు సందర్భంగా రోగులందరికీ బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. తదుపరి దేవాలయాలలో ఉత్తమ్ దంపతుల పేరుమీద అభిషేకములు, విశేష అర్చనలు జరిపించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టిరామచంద్రరావుతోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్తమ్ అభిమానులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని అంచనా వేస్తున్న వ్యవసాయాధికారులు

మేళ్ళచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త




మండలంలోని రేవూరు, పలు గ్రామాలలో ఈదురు గాలులు, వర్షభీభత్సాలకు నష్టపోయిన పైర్లను, పంటలను శనివారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌మాట్లాడుతూ ఈదురు గాలులకు నష్టపోయిన పైర్లు, పంటలను అంచనా వేసామని, ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు, జిల్లా వ్యవసాయాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఈనెల 3 నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేరేడుచర్లలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 608మందివిద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 220మంది విద్యార్థులు, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియంలో 191, ప్రగతి విద్యాలయంలో 197 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలకు ముగ్గురు ఛీఫ్ సూపరిండెంట్లు, ముగ్గురు డిపార్ట్‌మెంట్ అధికారులు మొత్తం 40 మంది సిబ్బందిని అభినందించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నేరేడుచర్లలో జిరాక్స్‌షాప్‌లు మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి



# నాగభూషణచారి మృతి పట్ల సంతాపం

మునగాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మారోజు నాగభూషణచారి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని మండల విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు బంగారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మృతుడి నివాసంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నాగార్జునచారి, ధనాలకోట నాగమణి, వేలాద్రి, వెంకటప్పయ్యచారి, ముత్యాల శివ, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

# బరాఖత్‌గూడెంలో పోషణ పఖ్వాడ కార్యక్రమం



మునగాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం పోషణ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. స్వస్థ బాలక్ స్పర్థ కార్యక్రమంలో భాగంగా హెల్తీ బేబిక సర్టిఫికెట్‌ను అందజేశారు. అదే విధంగా ప్రీ స్కూల్‌లో నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, సీడీపీవో విజయచంద్రిక, ఎంపిటిసి గడ్డం ఆదిలక్ష్మి, ఉపసర్పంచ్ ఏనుగుల నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, పంచాయితీ కార్యదర్శి, బిల్ కలెక్టర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామాపురంలో పోషణ్ పక్వాడ్ సదస్సు

మేళ్ళచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో శనివారం ఐసిడిఎస్ సారధ్యంలో పోషణ పక్వాడ్ సదస్సు నిర్వహించారు. గర్భిణి స్త్రీలు, బాలింతలకు పోషకాహారముల గురించి, ఆరోగ్య జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

మునగాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉపాధి హామీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేపట్టనున్న నేపధ్యంలో కూలీలకు ఇబ్బంది కలగకుండా, తక్షణ శక్తి కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపాధి సిబ్బంది అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



కోదాడ రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం హాత్ సే హాత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతుంటే రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలూరి సత్యనారాయణ, యడవల్లి బాల్‌రెడ్డి, షేక్ ఖాసిం, తోట శ్రీను, ఆళ్ల భాగ్యరాజ్, షేక్ యాకూబ్, బాల్నూరి సుధాకర్, శంకరాచారి, గాలి శ్రీనివాస్‌గౌడ్, బ్రహ్మం, శోభన్, బాగ్దాద్, పర్వనబోయిన ప్రవీణ్, నరేష్, గోపి, రామారావు, సుజిత్, ఆదిత్య, నాని, సతీష్, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

కోదాడ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశం చేసుకోవద్దంటూ సందేశాత్మకమైన లఘుచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు దర్శకుడు తిరుప్ ఏర్పుల పేర్కొన్నారు. శనివారం బాలజీనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో లఘు చిత్ర యూనిట్ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర స్థాయి రంగస్థల కళాకారుడు గురులింగం ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి లఘుచిత్రం షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు తిరుప్ ఏర్పుల మాట్లాడుతూ సమాజంలో గంజాయి, డ్రగ్స్ మూలాలు అందులో రాజకీయ నాయకుల ప్రమేయం, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను ఏ విధంగా నాశన ం చేసుకు ంటున్నారో సమాజానికి తెలియజేయనున్నట్లు తెలిపారు. సమాజంలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా యువత సన్మార్గంలో నడిచే విధంగా చేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లఘు చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దేవరకొండ రమేష్, నటీనటులు పవన్, స్వాతి, గాదారి మధు, గడపుర్తి ఏసుపాదం, కుదుముల ప్రశాంత్, లక్ష్మీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తల్లిదండ్రుల ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు దృఢ సంకల్పంతో మానసిక స్థైర్యంతో పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రులు కోటి ఆశలతో పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమించి చదివిస్తున్నారని వారి ఆశలను వమ్ము చేయకుండా చెడు వ్యసనాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని, జీవితంలో వివిధ రంగాల్లో విజయం సాధించిన ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. సమాజానికి ఉన్నత పౌరులను అందించేవి పాఠశాలలేనన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నారని వారి సేవలు అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి విద్యార్థులకు మెళకువలు చెబుతూ వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ప్రధానోపాధ్యాయుడు కీత సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు రవీందర్, ఉపేందర్, లక్ష్మా, వెంకటరమణ, మోతీలాల్, ప్రసాదరావు, ఉమామహేశ్వరరావు, మధు, సతీష్; వెంకట్, రామాంజి, శ్రీను, మస్తాన్, సాయి, నాగేంద్రబాబు, వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి




కోదాడ రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక, మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయని ఎంపిపి చింతా కవితారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన గ్రామీణ స్థాయి షటిల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం ఆమె బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, యువత సద్వినియోగం చేసుకుని నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ప్రథమ బహుమతి యర్రబోయలు మోహన్‌సాయి - షేక్ మస్తాన్‌లు రూ. 3016, ద్వితీయ బహుమతి రూ. 2016లు చిన్నపంగు వినయ్ - దొడ్డ నాగేంద్రబాబు, తృతీయ బహుమతి రూ. 1016 మెట్టు సాయి - చావ విజయ్‌లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, క్రీడల నిర్వాహకులు పసుపులేటి రామాంజి, ముత్యం సతీష్, శెట్టి వెంకట్, ఆకుల శ్రీను, శ్రీకాంత్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నడిగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



స్థానిక గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న ఎల్. లింగయ్య మృతి చెందడంతో కోదాడ బిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. దశదినకర్మలో పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మల్టీపర్పస్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు కాసాని వెంకన్న, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు దున్నా ప్రవీణ్‌కుమార్, గుండు విజయరామారావు, మహ్మద్ రఫీ, అర్జున్, లింగయ్య, సోమయ్య, బుచ్చయ్య, భానుచందర్, విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త




వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో సుమారు 80మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 104 ఉమ్మడి జిల్లా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలన్నారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలలో అనుసరించాల్సిన పలు అంశాలపై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వంగవీటి గురుమూర్తి, వంగవీటిలోకేశ్వరరావు, బోనాల సైదారావు, వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్షురాలు కాసం సుభాషిణి, సెక్రటరీ ఒరుగంటి లక్ష్మి మనుష, ట్రెజరర్ స్రవంతి, ఊరె వెంకయ్య, తమ్మన సుజాత, ఉప్పల రామ్‌నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పది పరీక్షలు

హుజూర్‌నగర్ ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సైదానాయక్ తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఏప్రిల్ 3వ తేది నుండి నిర్వహించనున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ వజ్రాల జయశ్రీ,మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, పట్టణ ఎస్ఐ కట్ట వెంకటరెడ్డిలుపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పరీక్ష కేంద్రాలలో కల్పిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పరీక్షకేంద్రాల చీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు తగిన సలహాలు, సూచనలు చేశారు. అలాగే హుజూర్‌నగర్‌లోని కృష్ణవేణి పాఠశాల 160మంది విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, వివిఎం పాఠశాల 200 మంది, శ్రీచైతన్య పాఠశాల 200 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని, 760 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, 45 మంది ఇన్విజిలేటర్లు, నలుగురు చీఫ్ సూపరిండెంట్లు, నలుగురు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్‌లు అనిలకుమార్, మల్లెల ఉదయశ్రీ, శ్రీనివాసరావు, రాములు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, సీఆర్‌పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మఠంపల్లి ఎస్ఐ

మఠంపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని రఘునాథపాలెం వద్ద వర్షానికి తడిచిపోతున్న మిరపకాయలపై టార్పాలిన్ పట్టాలు కప్పి మానవత్వం చాటుకున్న మఠంపల్లి పోలీసులు, వివరాలలోకి వెళితే మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి, సిబ్బంది రఘునాథపాలెంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలకు వెళ్లి వస్తుండగా ఒక్కసారిగా గాలి, వర్షం ప్రారంభమైంది. మిరప చేలల్లో మిరపకాయలు పోసి కళ్లాలలో ఆరబెట్టి ఉన్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, ఎండ వస్తూఉండటంతో రైతుల కళ్లాలలో మిరపకాయలు ఆరబోసి ఉండటంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయిపెద్ద గాలి వాన మొదలు కావడంతో అటుగా వస్తున్న మఠంపల్లి ఎస్ఐ సిబ్బంది మిరపకాయల కళ్లాలలో రైతులు ఆరుగాలం పండించిన పంట తడిచిపో తుండటంతో చలించిన ఎస్ఐ తన మానవత్వాన్ని చాటుకొని వర్షంలో తడుచుకుంటూ మిరపకాయలు తడిచిపోకుండా టార్పాలిన్ పట్టాలను కప్పి మోటార్లు తడిచిపోకుండా కాపాడాడు. రైతు ఇట్టి విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పలువురు రైతులు ఎస్ఐను ప్రశంసిస్తూ పోస్టు చేశారు.నిత్యం శాంతి భద్రతలు పరిరక్షించడం కోసం పరితపించే పోలీసులు ఇలా తడుస్తున్న మిరపకాయలు కాపాడేందుకు చేసిన ప్రయత్నం ఎందరి నుండే అభినందనలు వెల్లువలా ముంచెత్తాయి.

# ఉపేందర్ గుప్తను సన్మానించిన జర్నలిస్ట్‌లు

**రాజాపేట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల వాస్తవ్యులు ఎస్.వి.గ్రూప్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్, పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరి ఉపేందర్ గుప్త తండ్రి పుల్లూరి నాగభూషణం కొన్ని రోజుల క్రితం మృతి చెందగా శనివారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో పుల్లూరి ఉపేందర్ గుప్తను రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు గౌవర అధ్యక్షులు లీగల్ అడ్వైజర్ పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉప అధ్యక్షులు తిపాపరం కనకయ్య, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింహులు, కార్యదర్శి



భూపతి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు బాలరాజు, సురేష్, రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నమిల బేగంపేటలో చెక్కుల పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట, నమిల గ్రామాలలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు శనివారం అందజేశారు. కాసుల సత్తయ్య రూ.60వేలు, నీల బాలరాజు రూ.40వేలు, పోకల బాలనర్సింహ రూ.27500, ఈరీటం సాయికిరణ్ రెడ్డి రూ.22500 విలువైన చెక్కులను అందజేశారు. అందుకు కృతజ్ఞతగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, అందుకు కృషి చేసిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, రాజపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి గౌడ్, సర్పంచులు పంబ కరుణాకర్, మేకల మమత, రమేష్, మాజీ మార్కెట్



కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, బేగంపేట ఎంపీటీసీ లేగల శ్రీలత, గ్రామశాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, నీల బాలకృష్ణ, యాకూబ్, మండల ప్రధాన కార్యదర్శి బోగా హరినాద్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపిపి

**నాగారం 01 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుని వంగూరి మల్లయ్య తల్లి వంగూరి మంగమ్మ శనివారం మృతి చెందగా వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల ఆమె కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట సర్పంచ్ నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏశబోయిన గంగయ్య, సైదులు, వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

## చిరు ధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

**నాగారం 01 ప్రభాతవార్త**



మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలోని అంగనివాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పఖ్వాడ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్ శనివారం మాట్లాడుతూ చిరు ధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని చిరు ధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు అని ఆయన అన్నారు. అంగనివాడి సిబ్బంది గర్భిణీలకు మరియు బాలింలకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించి పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జలగం ఏకసామి, ఏఎన్ఎం స్వప్న, అంగనివాడి టీచర్ కవిత, లింగమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదిరులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ పరిశీలన

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

బిజెపి మహిళా మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, అర్బన్ హెల్త్ సెంటర్‌ను బిజెపి జాతీయ కార్యదర్శి పద్మజా మీనన్ పరిశీలించారు. అనంతరం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా అడ్డుకుంటుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం 2018లో దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టినప్పటికీ నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో అమలు కాకపోవడం వలన ఎంతో మంది ప్రజలు అనారోగ్యంతో భాదపడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తామే అమలు చేస్తున్నామంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, బండారు శైలజ, నీరజ, రావెళ కాశమ్మ, హైమావతి, భవాని, గుగులోతు ధార, గోలి మధుసూదన్‌రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మునుగోడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పులిపలుపుల గ్రామానికి చెందిన సింగం లక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం యువజన సంఘం నాయకులు పగిళ్ల రాము లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాలకు సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మాటూర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వేసవికాలంలో నిర్వహించే ఎస్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరంలో భాగంగా 7 రోజుల పాటు మాటూరులో ప్రారంభించారు. వాలంటీర్ల మాటూరులో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నత పాఠశాల ఆవరణ, తరగతి గదులు శుభ్రం చేసి మొక్కలు నాటి, చెట్లకు పాదులు వేశారు. గ్రామంలో ర్యాలీ, సర్వేలు నిర్వహిస్తున్నారు. వార్డులు వారీగా నాలుగు వార్డుల రోడ్లు శుభ్రం చేశారు. నాలుగవ వార్డులోని ఒక డ్రైనేజీ కాల్వను శుభ్రం చేశారు. గ్రామంలోని జరిగిన ఈ అభివృద్ధి పనులను సర్పంచ్ స్వప్న పర్యవేక్షించి ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అదికారి డాక్టర్ హరిత మాట్లాడుతూ .. జాతీయ సేవా పథకం వంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.

## ఈనెల 11న రాజాపేట మండల జనరల్ బాడీ సమావేశం

**రాజాపేట ప్రభాతవార్త:**

ఈనెల 11వ తేదీన రాజాపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన సమావేశం జరగనుందని, మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు.

## రాజాపేట-I అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఆరోగ్య దినోత్సవం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట-1 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ ఆరోగ్య దినం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ, ఏఎన్ఎం అనితలు హాజరైన తల్లులతో, గర్భిణీ స్త్రీలతో రక్తహీనత లోపానిన తగ్గించేటువంటి పోషకాహారల గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణీలు ఏ నాలుగు ఏన్సి చెకప్‌ల గురించి శ్యామ్ పిల్లలకు వచ్చేటువంటి బాలామృతం ప్లస్ గురించి వివరించారు. సరియైన సమయంలో వ్యాధిని ఒక టీకాలు ఇప్పించాలని, అదేవిధంగా వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏఎన్ఎం అనితా తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్స్ కృష్ణ, లీల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



సర్పంచ్ అవార్డులో జిల్లా స్థాయి పంచాయతీ ఎంపికైనందుకు సర్పంచ్, వార్డు సభ్యులను శనివారం జాల గ్రామ పెద్దలు సన్మానించి, అభినందించారు. సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులను చేనేత శాలువాలతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సన్మానించి అభినందించారు

## 10 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఈ నెల 3 నుండి నిర్వహించే 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం విద్యార్థులు 214 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఈ సారి 11 పరీక్షలకు బదులుగా 6 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి సీజీఎఫ్ నిధులు రూ.50లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వ విఫ్

బొమ్మలరామారం, ప్రభాతవార్త :



బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి ధ్యానమందిరం నిర్మాణం, ఆలయ మరమ్మత్తులు, ధ్వజస్థంభ నిర్మాణం తదితర పనుల కోసం సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.50లక్షలను ప్రభుత్వ విఫ్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, చైర్మన్ పాములపర్తి రాంబ్రహ్మంచారి, పులిమామిడి శ్రీనివాస్‌చారి, పులిమామిడి భాస్కరాచారి, సంగి మైసమ్మ, పులి మామిడి విఠల్‌చారి, మర్యాల గ్రామ పాములపర్తి నరేష్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

## మందుల ధరల పెంపుపై పీవైఎల్ నిరసన

మోటకొండూర్, ప్రభాతవార్త :




లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెంచిన మందులు (ఔషధాలు), టోల్‌గేట్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి బేజాడికుమార్ డిమాండ్ చేశారు. శనివారం మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం రెండోసారి అదికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై పన్నుల భారం మోపండంతో పాటు నిత్యావసర వస్తువుల ధరల విపరీతంగా పెంచిందని అన్నారు. అది చాలక నేడు సాధారణ, మధ్యతరగతి ప్రజలు రోగం, నొప్పులకు వాడే ఔషధాల ధరలను సైతం 12 శాతానికి పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై పన్నుల, అధిక ధరల భారాన్ని తగ్గించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు, బహుళజాతి సంస్థలకు లక్షల కోట్ల రూపాయలకు రాయితీ ఇచ్చి ఆ లోటు పూడ్చుడానికి సాధారణ, మధ్యతరగతి ప్రజలపై అధిక భారాన్ని మోపుతుందని అన్నారు. ప్రభుత్వం రంగ సంస్థలు ప్రజా పోరాటాల ద్వారానే పెరిగిన ధరలపై ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే వరకు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అద్యక్షుల సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు సాదుల వెంకటేష్, నాయకులు చిరబోయిన అనిల్, ఎస్.వెంకటేష్, బీ.ఉదయ్,ఓ.నరేష్, ఎస్.రాజశేఖర్, బీ.రాజేష్, ఎస్.బాబు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పడాల శ్రీనివాస్ సహకారంతో బెంచీల బహూకరణ

తుర్కపల్లి, ప్రభాతవార్త :




తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బిజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో శనివారం ఐదు బెంచీలు బహూకరించారు. ఒకటి ఎస్సీ కమిటీ హాల్ దగ్గన, గోపాల్పూర్ చౌరస్తా దగ్గర బస్టాండ్ దగ్గర, స్కూల్ దగ్గర, పెద్దమ్మ గుడి దగ్గర వేయించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు గోన కృష్ణ, బర్ల లచ్చయ్య, బూత్ అధ్యక్షులు కొన్ని రాజు, గోనె విజయ్, పోతరాజు మహేష్, తోటి రమేష్, పోతరాజు గణేష్, రాగుల కృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :



ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని క్లస్టర్ ఇంచార్జ్ కొమ్మిరెశెట్టి నరసింహులు కోరారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపురం, వేలపపల్లి, దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల, పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 3న కూరెళ్ళలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



ఈ నెల 3వ తేదీన మండలంలోని కూరెళ్ళ క్లస్టర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్యకార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సకాలంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ బాసిబోయిన ఉప్పలయ్య, రైతు బంధు సమితి జిల్లా కో.ఆర్డినేటర్ కోరె భిక్షపతి, మండల కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, యూత్ అధ్యక్షుడు పీ.చంతన్‌రాజు, పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

## ఈ నెల 3న కూరెళ్ళలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



ఈ నెల 3వ తేదీన మండలంలోని కూరెళ్ళ క్లస్టర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్యకార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సకాలంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ బాసిబోయిన ఉప్పలయ్య, రైతు బంధు సమితి జిల్లా కో.ఆర్డినేటర్ కోరె భిక్షపతి, మండల కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, యూత్ అధ్యక్షుడు పీ.చంతన్‌రాజు, పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.!

అడ్డగూడూరు ప్రభాతవార్త:



కోటమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తులో వాళ్ల కోరుకున్న విధంగానే ఆయా ఉన్నత స్థానాల్లో రాణించాలని అఖిలాషతో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా ఒకరోజు పాత్రను పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురాకుల రవీందర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే అనుకున్న గమ్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించి ఆశించిన ఉద్యోగాన్ని పదవులను భవిష్యత్తులో అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల బిందెల వెంకటేశ్వర్లు, బోనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారి శివాలయములో శ్రీసీతారామచంద్రస్వామి వారి వసంత నవరాత్రోత్సవములు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం శివాలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారి వసంత నవరాత్రోత్సవములలో భాగంగా శ్రీ సీతారామ హనుమద్ మూలమంత్ర జపములు, దశశాంతి పంచసూక్త పారాయణంలతో అభిషేకాలు నిర్వహించారు .ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, శ్రీసీతారామచంద్ర హనుమద్ మూర్తులకు అష్టోత్తర శతనామార్చనలు, శ్రీసత్యనారాయణస్వామి వ్రతము వేడుకలను ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు, అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయం కాలం శివాలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారి వసంత నవరారతోత్సవములలో భాగంగా రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శివాలయం యాగ మండపంలో నిత్యారాధనలలో భాగంగా శ్రీసీతారామహనుమద్ మూర్తులకు సహస్ర నామార్చనలు, నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారిణి ఎఎన్ గీత, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, సర్యవేక్షకులు, ఉద్యోగ ి బ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉపకేంద్రానికి శంకుస్థాపన

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో శనివారం ప్రాథమిక ఉపకేంద్ర భవనానికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మల్లాపురం గ్రామంలో ఇప్పటి వరకు సుమారు 4 కోట్లతో అభివృద్ధి జరిగిందని, ఆలేరు నియోజకవర్గంలోనే మల్లాపురం గ్రామానికి ఎక్కువ నిధులు మంజూరు జరిగాయని, మల్లాపురం చెరువుని సుందీకరణ ఏసి బోర్డ్స్ క్లబ్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 31 ఉప కేంద్ర భవనాలను మంజూరు చేయించుకున్నాం అన్నారు. యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి వెళ్ళే రోడ్డులో ఎక్కడ ఎక్కడ జంక్షన్‌లు అవసరం ఉన్నాయో గుర్తించి కనీసం ఒకటిన్నర మీటర్ డయతో సర్కిల్స్ ఏర్పాటు చేయాలని, అవసరం ఉన్న చోట్ల సర్వీసు రోడ్లు కూడా ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ కరే వెంకటయ్య అధ్యక్షతన జరగగా జడ్పీటీసీ తోటకూరిఅనురాధ బీర్ల, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ఉపాధికూలీలు అప్రమత్తంగా ఉండాలి

**కట్టంగూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ పోరెండ్ల సునీత సూచించారు. శనివారం ఆమె మండలపరిధిలోని మునుకుంట్ల, ఈదులూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలను ఉద్దేశించి ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల్లో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా కూలీలకు సంబంధించిన హాజరును నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పంపాలని, అందుకు కూలీల పనిచేసే ప్రదేశంలో సమయం ప్రకారం ఎఫ్ఎలకు, వర్కింగ్ మేట్స్‌లకు సహకరించాలన్నారు. కూలీల పనివేతనం రూ.257 నుంచి



రూ.272లకు పెరిగిందని, దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ కడియం రాంమోహన్, ఈదులూరు, మునుకుంట్ల ఎఫ్ఎలు దాసరి యాదగిరి, ఎం.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ అవగాహన సదస్సులు

**డిండి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా పోషణ పక్వాడలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సులను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు యోగాను వివరిస్తూ శిక్షణను అందజేశారు. అదేవిధంగా చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాల్లోని విద్యార్థులందరికీ హెచ్‌బి పరీక్షలను చేయడం, ఐరన్, కాల్షియం ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎసిడిపిఓ టి.భాగ్యమ్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మ, కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మి, డిండి హైస్కూల్ హెచ్‌ఎం పెంటావతి, సూపర్‌వైజర్లు కల్లు రేణుకారెడ్డి, కె.రమణ, అంగన్‌వాడీ టీచర్లు వి.మంగమ్మ, బి.సత్యవాణి, బి.చంద్రకళ, లావణ్య, ఆషా, శ్రీదేవి, సరిత,హెల్త్ సిబ్బంది వీరబాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి

**డిండి మార్చి 31 ప్రభాతవార్త :**

ప్రభుత్వము గర్భిణీలు బాలింతలు చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్ రావు పేర్కొన్నారుశుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు అంగన్వాడీ కేంద్ర ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజలవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతిరోజు ఆకుకూరలు గుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు కార్యక్రమంలో మండల వైద్యాధికారి శైలి స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ బుషిపాక వెంకటయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అంగన్వాడి సిబ్బంది చంద్రకళ లావణ్య ఆశా వర్కర్లు జ్యోతి సరిత శ్రీదేవి ఏ ఎన్ ఎం లు రుక్సానా స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో పాత్రికేయుడు రాంబాబు మృతి

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన మండల మాజీ ప్రెస్ క్లబ్ అద్యక్షులు సీనియర్ పాత్రికేయులు, సురభి రాంబాబు(46) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బందువులు తెలిపిన వివరాల ప్రకారం ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రాంబాబు గతంలో ప్రజాశక్తి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, నవతెలంగాణ దిన పత్రికల్లో పనిచేసి ప్రస్తుతం ప్రజాపక్షం దిన పత్రికలో మండల జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. ఆయన మృతదేహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వారిలో స్థానిక సర్పంచ్ మామిడి వెంకన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమయ్య, గౌరవ సలహాదారులు చట్టు వెంకటేశ్వర్లు, వివిధ మండలాల పాత్రికేయులు కొండా సైదులు, నిలకంటం సైదులు, కొలిపాక జగదీష్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి జరిమానా, జైలు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

వరకట్న వేధింపులకు గురి చేస్తూ శారీరకంగా, మానసికంగా వేధించిన నిందితుడికి రెండు నెలల జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధించినట్లు ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ 2015, నవంబర్ 6న శాలిగౌరారం మండలం అంబారీపేట గ్రామానికి చెందిన భూపతి నిర్మల తన భర్త భూపతి శ్రీనివాస్ అదనపు కట్నం తీసుకురావాలని తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేయగా నేడు నకిరేకల్ కోర్టులో న్యాయమూర్తి కావ్య నిందితుడికి రెండు నెలల జైలు, రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కేసులో సరైనా ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఐఓ రిటైర్డ్ సిఐ అయోధ్య, ప్రస్తుత రాఘవరావు, ఎస్ఐ సతీష్, ఎపిపి లక్ష్మణ్‌నాయక్, కోర్టు డ్యూటీ పీసీ సతీష్‌లను ఆమె అభినందించారు.

# బంగారు తెలంగాణలో పేదల బ్రతుకులకు భరోసా కరువు



**పెన్‌పహాడ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలని దేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర స్ఫూర్తితో సూర్యాపేట నియోజకవర్గంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి చేపట్టిన మహాపాదయాత్ర పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్, నారాయణగూడ, దుబ్బగూడెం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అసమర్థ పాలనలో ప్రజలకు ఉపాది కరువైందని నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ వారిని నిలువునా మోసం చేశారని ఎద్దేవా చేశారు. మన బ్రతుకులకు భరోసా ఇచ్చింది కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు నాగరాజు, పవన్, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, యాట ఉపేందర్, బెల్లం కొండ శ్రీరాములు, ఒగ్గు దేవయ్య, ఉపేందర్, స్వామి, నాయుడు, నామప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీకి శవపేటిక విరాళంగా అందజేత

**నూతనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



గ్రామపంచాయితీకి శవపేటిక విరాళంగా పన్నాల అమృతారెడ్డి జ్ఞాపకార్థం ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ఉపయోగపడేటువంటి మంచి పనులు చేయడానికి ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గ్రామపంచాయితీకి ఇలాంటి ఉపయోగకర వస్తువును అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు నూనె యాదగిరి మృతి

**కట్టంగూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**



మండలంలోని కురుమర్తికి చెందిన మాజీ ఉపసర్పంచి, ప్రజా నాట్యమండలి కళాకారుడు నూనె యాదగిరి మృతిచెందారు. కాగా యాదగిరి సిపిఎం, బిఆర్ఎస్‌లో మంచి క్రియాశీలకంగా పనిచేసి కళాకారునిగా మండలంలో గుర్తింపును పొందారు. ఆయన మృతిపట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని వ్యక్త ్ం చేశారు.నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నూనె యాదగిరి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ సర్పంచులు బూరుగు శ్రీను, గద్దపాటి దానయ్య, మాజీ ఎంపిటిసి దార బిక్షం, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి జడ్పీటిసి సహాయం

**కట్టంగూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన ఊట్కూరి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో శనివారం జడ్పీటిసి తరాల బలరామ్ సందర్శించి మృతునికి నివాళులర్పించి కుటుంబానికి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎస్‌సి సెల్ మండలశాఖ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసి ఊట్కూరి శంకర్, బిఆర్ఎస్ నాయకులు వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# పోషణ పక్వాడ అవగాహన సదస్సులు

**డిండి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**





మండలవ్యాప్తంగా పోషణ పక్వాడలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సులను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు యోగాను వివరిస్తూ శిక్షణను అందజేశారు. అదేవిధంగా చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాల్లోని విద్యార్థులందరికీ హెచ్‌బి పరీక్షలను చేయడం, ఐరన్, కాల్షియం ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎసిడిపిఓ టి.భాగ్యమ్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మ, కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మి, డిండి హైస్కూల్ హెచ్‌ఎం పెంటావతి, సూపర్‌వైజర్లు కల్లు రేణుకారెడ్డి, కె.రమణ, అంగన్‌వాడీ టీచర్లు వి.మంగమ్మ, బి.సత్యవాణి, బి.చంద్రకళ, లావణ్య, ఆషా, శ్రీదేవి, సరిత,హెల్త్ సిబ్బంది వీరబాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలను మండల తాహాశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్‌పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఈ రెండు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులందరూ పరీక్షలు ప్రశాంతంగా రాసే లాగా ఏర్పాట్లు చేయాలని విద్యార్థులకు సరిపోను బెంచీలు, తాగునీటి వసతి అన్ని గదులలో విద్యుత్, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్లు పాఠశాల శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఇంచార్జి, ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నడ్డా విమర్శల్లో వాస్తవం లేదు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బిజెపి నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బిఆర్ఎస్ పార్టీపై చేసిన విమర్శల్లో వాస్తవం లేదన్నారు. దేశాన్ని దోచుకుతింటున్న అదానీ, అంబానీల అక్రమాలకు వంత పాడుతున్న మోదీ అమిత్, నడ్డాలాంటి వారు దేశంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంపై ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ఈడీ విషయంలో కల్వకుంట్ల కవిత స్పష్టంగా ఉందన్నారు. మోదీ అధికారంలోకివచ్చిన తరువాత అన్ని వస్తువులపై 45 శాతం భారం వేశారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, టోల్‌తో పాటు చివరకు మాత్రల ధరలు కూడా పేదవాడికి అందని దూరం తీసుకెళ్లాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు పోటీ పడి



ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. మోదీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. దేశంలో 28 రాష్ట్రాలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధివైపే చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, దేప వెంకట్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందేలా చూడాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందేలా చూడాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర ్భంగా బడుగుల లింగయ్యయాదవ్ మబాట్లాడుతూ ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ వచ్చే విధంగా, స్వయం సహకార సంఘాలకు స్త్రీ నిధి రుణాలు అందే విధంగా, అలాగే మళ్లీ వారు ఎప్పటికప్పుడు రుణాలు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కే ంద్రాలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసే విధంగా, అకాల వర్షాలకు రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, వారికి సహకారం అందే విధంగా గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలోల సీసీ రోడ్లు, డ్రైనేజిలు నిర్మించడం వలన మురుగు నీరు పంట చేలకు వెళ్లడం వలన సమస్య ఏర్పడుతుందని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. కనగల్ జడ్పీటీసీ వెంకటేశం మాట్లాడుతూ ఐబి అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదని ఎటువంటి సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు.




ఆరవ స్థాయీ సంఘం చైర్మన్ నారబోయిన స్వరూపా రాణి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉతీ ్తర్ణత సాధించే విధంగా చూడాలని, న్యూట్రీషన్ ఫుడ్ అందేలా చూడాలని, మెడిటేషన్ చేయించాలన్నారు. ఐదవ స్థాయీ సంఘం చైర మ్రన్ కంకణాల ప్రవీణ మాట్లడుతూ అంగన్‌వాడీ కార ్యకర్తలు నిర్వహించే పోషక అభియాన్ కార్యక్రమాలు చాలా బాగున్నాయని, గ్రామాల్లో ఆడపిల్లలను చిన్నచూపుగా చూస్తున్నారన్నారు. ఆడ, మగ సమానమేనని ప్రజలకు సూచించాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలి

మునుగోడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణకు నీటి కేటాయింపుల్లో వాటాలను తేల్చకుండా తాత్సారం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన మునుగోడు మండల విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కృష్ణా నది తెలంగాణలో సుదీర్ఘంగా ప్రవహిస్తున్న పక్క జిల్లాలైన నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు తాగు, సాగు నీరందక ఫ్లోరోసిస్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీటి కేటాయింపులపై పంచాయితీ తేల ్చకుండా గెజిట్ పేరుతో నదులపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. సాగు, తాగు నీరు కరువైన నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పలు ఎత్తిపోతల పథకాలకు అనుమతులు లేవనే కారణంగా నిర్మాణాలను అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రదర్శిస్తున్న కుట్రపూరిత వ్యవహారాలను ప్రజలకు వివరించేందుకు సిపిఐ ఆధ్వర ్యంలో ఏప్రిల్ 14 నుండి ప్రచార జాతలు చేపట్టినట్లు తెలిపారు. ప్రచార జాతలు విజయవంతం కోసం సిపిఐ శ్రేణులు సన్నద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మునుగోడు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించే



డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని కోరుతూ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన లక్ష లోపు రుణమాఫీ, ఇంటి స్థలం కలిగిన అర్హులకు రూ. 5 లక్షలు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, పత్తికి క్వింటాకు రూ. 15 వేలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గోస్కొండ లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజా రామచంద్రం, బొలుగూరి నర్సింహ, తీర్పరి వెంకటేశ్వర్లు, చాపల శ్రీనివాస్, లాలు, ఈదులకంటి కైలాస్, పాండు, బండమీది యాదయ్య, సత్తమ్మ, వనం వెంకన్న, బీరప్ప, లింగస్వామి, సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లెంకలపల్లిలో పోషణ పక్ష కార్యక్రమం

మర్రిగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగాల సుధాకర్‌రావు, ఉపసర్పంచ్ కొండ మహేందర్, కార్యదర్శి మాలతి, సూపర్‌వైజర్ యశోద, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు శారద, అరుణ, ఆశా



వర్కర్లు, గ్రామస్తులు, విబికెలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు అల్మారాలు బహుకరించిన దాతలు



మునుగోడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

అంగన్‌కేంద్రాలకు అల్మారాలు బహుకరించిన మునుగోడు గ్రామపంచాయితీ కోఆప్షన్ మెంబర్ పాలకూరి నరసింహగౌడ్ రమాదేవి, ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్‌లు అంగన్‌వాడీ కేంద్రాలకు తమ స్వంత డబ్బులతో అల్మారాలను బహుకరించారు. ఈ సందర్భంగా నరసింహగౌడ్ మాట్లాడుతూ మిగిలిన అంగన్‌వాడీ కేంద్రాలకు అతి త్వరలోనే అల్మారాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రంగమ్మ, అధ్యాపనకులు ధనమ్మ, పద్మ, లక్ష్మి, విక్టోరియా, విద్యార్థులు, గర్భిణీలు, వార్డు సభ్యులు పందుల నరసింహ, యాట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ప్రశాంతత అవసరం

నిడమనూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినిలకు శనివారం మండల విద్యాధికారి బాలు చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మోటివేషనల్ స్పీకర్ నూనె సుదర్శన్ పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థినిలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, పూర్తి ఏకాగ్రతతో పరీక్షలకు హాజరు కావాలని, అనవసర విషయాలు ఆలోచించవద్దని, ఏకాగ్రత అవసరమన్నారు. ఎంఈవో బాలు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని, మంచి గ్రేడ్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు, సిఆర్‌పి గంగరాజు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



శాలిగౌరారం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

చిరుధాన్యాలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి వెంకన్న పేర్కొన్నారు. పోషణ పఖ్వాడలో బాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి గర్భిణీలకు యోగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ రాములమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, భవాని, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

శాలిగౌరారం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నేడు నిర్వహించే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంబాలపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బైరవునిబండ గ్రామంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ నరి ్సరెడ్డి, మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, పులిగిల్ల శంకర్, రంజిత్, ఏమిరెడ్డి రవీందర్‌రెడ్డి, శంకరయ్య, తీపిరెడ్డి శంకర్‌రెడ్డి, దండ వెంకటరెడ్డి, పులిగిల్ల శంకరయ్య, మణికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభోదన చేసిన గురువును కలిసి నెమరువేసుకున్న జ్ఞాపకాలు

**నడిగూడెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన సత్యనారాయణరెడ్డిని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ శనివారం కాగితరామచంద్రాపురం గ్రామంలో కలిశారు. నాలుగు దశాబ్దాల క్రితం తరగతి గదిలో గురువు చెప్పిన పాఠాలను, చేసిన సూచనలను నెమరువేసుకున్నారు. కొంతసేపు ఆయనతో ముచ్చటించారు. గురువులు నేర్పిన విద్య కారణంగానే ఉన్నత స్థాయికి ఎదగగలిగామన్నారు. విద్యాభోదన చేసిన గురువులను ఎప్పటికీ మరువద్దన్నారు. శిష్యుడు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని గురువులు ఎప్పుడూ కోరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం పదవ తరగతి ఇన్విజిలేటర్ల సమావేశం జరిగింది. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఇవ్వకుండా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 180 మంది, బాలుర ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇన్విజిలేటర్లు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగునీరు. తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మాస్ కాపీయింగ్ అవకాశం ఇవ్వకూడదన్నారు. గంట ముందుగానే



విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు శోభన్‌బాబు, వెంకటయ్య, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలి

**నాంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నాంపల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నాంపల్లి, పసునూరు, ముష్టిపల్లి ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, ఇతర సామాగ్రిని అందజేశారు. అదే విధంగా అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ. 10 వేలు, 5 వేలు, 2116లు ఇవ్వనున్నట్లు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, తహసీల్దార్ లాల్‌బహదూర్, అంజయ్య, విష్ణువర్ధన్, సర్దార్, జెల్లేల సైదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**శాలిగౌరారం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి నాగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 14 ప్రభుత్వ, రెండు ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 323 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని వెల్లడించారు. వీరి కోసం మండల వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షకు నిర్ణీత సమయం కంటే గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష సమయం దాటిన తరువాత ఐదు నిమిషాల వరకు అనుమతి ఉంటుందని, తరువాత వచ్చే విద్యార్థులకు లోపలికి అనుమతించేది లేదన్నారు.

## టిఆర్ఎస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నడిగూడెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్య ంలో శనివారం మండల కేంద్రంలోని మదీనా మసీద్‌లో మైనార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే మైనార్టీలు అభివృద్ధి దిశలో ఉన్నారని, మైనార్టీలకు సంక్షేమ పథకాలు చేపట్టి మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీలంతా టిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటారన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీద్ ఇమామ్ ఖలీలుద్దీన్, మక్కా మసీద్ ఇమామ్ షఫీ, సదర్ లతీఫ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**హాలియా, (ప్రభాతవార్త), ఏప్రిల్ 1:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్‌లు అన్నారు. శనివారం హాలియాలోని ప్రశాంతి భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం కార్యక్రమంలో పాల్గొని బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల్లో భవిష్యత్‌లో జరగబోయే కామన్ ఎగ్జామ్‌కు విద్యార్థులలో భయాన్ని పోగొట్టడం కోసం ఎస్ఎఫ్ఐ అధ్యయం పోరాట నినాదంతో విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపడం కోసం ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులందరూ తల్లి తండ్రుల నమ్మకాన్ని పోగొట్టకుండా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కొండేటి శ్రీను, కుర్ర శంకర్‌నాయక్, కుర్ర సైదానాయక్, ధనమ్మ, జగదీష్, ఖమ్ముంపాటి సాయి, అలేటి చందు, అశోక్, సిద్దు, శివ, అఖిల్, లావణ్య, శశి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

**నడిగూడెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యా ర్థులకు దాత ముందుకు వచ్చి పరీక్షా సామాగ్రిని విరాళంగా ప్రకటించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు అనంతారపు కృష్ణయ్య విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, రబ్బర్లు, పెన్సిళ్ల తదితర సామాగ్రిని అందజేశారు. పరీక్షలు మంచిగా రాసి 10 జిపిఎ సాధించాలన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాందాసు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికుడిగా దేశానికి ఎనలేని సేవలు



**నడిగూడెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన పుట్టా రాంబాబు భారత సైన్యంలో చేరి సైనికుడిగా దేశానికి ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందారు. శనివారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. 2005లో భారత సైన్యంలో సైనికుడిగా చేరి గత 17 సంవత్సరాలుగా సేవలందించాడు. జమ్మూ కాశ్మీర్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సైనికుడిగా విధులు నిర్వహించారు. దేశానికి ఆయన అందించిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గ్రామస్తులు పట్టుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొంతగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**మర్రిగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని అజిలాపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను, తోటలను శనివారం దేవరకొండ ఏడిఏ, మండల సూపర్‌వైజర్ వీరప్ప పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు. నివేదికను ప్రభుత్వానికి అందజేసి పరిహారం మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి స్పందన, మండల కోఆర్డినేటర్ బచ్చు రామకృష్ణ, రొక్కం మహిపాల్‌రెడ్డి, రైతులు దండేకర్ అంజయ్య, మెగావత్ లాలు, చందునాయక్, ఏఈవోలు మధు, పావని తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**మర్రిగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)**



మండలంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆర్థిక స్థాయీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్రిగూడ బస్టాప్ నుండి కొండూరు రోడ్డు వరకు ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, మాల్ రోడ్‌లో పెండింగ్‌లో పనులను సత్వరమే పూర్తి చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి

*చిట్యాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం జరిగిన విలేకుల సమావేశంలతో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఇటీవల హైద్రాబాద్ పాతబస్తీ కేంద్రంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి శోభాయాత్రలో మహాత్మా గాంధీని చంపిన గాడ్సే పోస్టర్లను ప్రదర్శించారు. ఈ దారుణమైన విషయాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిసు ఒదన్నారు. రాజాసింగ్‌పై కండిషన్ బెయిల్ ఉన్నప్పటికీ బరితెగించి ఇలాంటి దుస్సంఘటనకు కారణమైన రాజాసింగ్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీకి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీద నమ్మకం లేదని కేవలం అధికారం



కోసం రాజ్యాంగాన్ని వాడుకుంటుందన్నారు. సమాజ అభివృద్ధిని కోరుకునే వాళ్లు బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలన్నారు. సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ పార్టీలు కలిసి బిజెపి చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సిఐటియు ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, స్థానిక నాయకులు శీల రాజయ్య, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామంలోని మృతుని స్వగృహంలో శనివారం కుటుంబ సభ్యులు దశదినకర్మ చేశారు. ఈ కార్యక్రమానికి కుమ్మరి శాలివాహన సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ కిష్టయ్య, జాగృతి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మాస శ్రీకాంత్‌లు హాజరై రవి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, సంఘం నాయకులు ఆరూరి సత్తయ్య, కమ్మంపాటి నర్సింహ, పాకాల లింగస్వామి, పాకాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

*దేవరకొండ,1ఏప్రిల్, ప్రభాతవార్త:*



మండలంలోని పడమటిపల్లి గ్రామంలో మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుకున్న బడికి సేవ చేయాలనే సంకల్పంలో భాగంగా10వ తరగతి పూర్తి చేసుకుని స్కూల్ నుండి దూరమవుతున్న విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉత్తమ ఉపాద్యాయ గ్రహీత మదనాచార్యులు, దేశభక్తి ప్రచారకులు పూర్ణచందర్‌రావులు విచ్చేసి మాట్లాడుతూ కనిపించని దైవం కంటే కనిపెంచే తల్లి దండ్రులు మిన్న అని అన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలనే బాధ్యతను తెలియజేసేందుకు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి చేసి భవిష్యత్తులో మేమున్నామంటూ ధైర్యం అందించారు. అదేవిదంగా దేశాన్ని మరువవద్దు అంటూ జాతీయ చిహ్నాలను జ్ఞాపికలుగా విద్యార్థులకు అందించి దేశభక్తిని నూరిపోశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర యాదయ్య, ఎస్ఎంసి చైర్మన్ పల్లె చంద్రయ్య, ప్రధానోపాద్యాయులు ఝాన్సీ రాణి, పల్లా దేవేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీసీతాలు మడివేలు, ఈదమ్మ తల్లి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీసీతాలుమడివేలు, ఈదమ్మ తల్లి ఆలయ నూతన కార్యవర్గాన్ని గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఎన్నుకున్నారు. ఆలయ నూతన చైర్మన్‌గా గుండెపూరి చంద్రయ్య, డైరెక్టర్లుగా ఆనగంటి మహేష్, ఆనగంటి గణేష్, దూదిగాం నర్సింహ, దూదిగాం గణేష్, గుండెపూరి కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ రజక కులస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఆనగంటి నరేష్, గుండెపూరి నర్సింహ, లింగస్వామి, సైదులు, ఆనగంటి సైదులు, ఆంజనేయులు, నర్సింహ, తిరుమలయ్య, మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

*చిట్యాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

పట్టణంలో ఈ నెల 3 నుండి జరిగే పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ ఎన్.ధర్మా తెలిపారు. పరీక్షా సమయంలో పట్టణంలోని అన్ని జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, నిర్వాహకులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటలు జరిగితే వెంటనే పోలీసులకు, 100కు డయల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పోలీస్ వారితో సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు

# బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



వారంతా ఒకే బడిలో కలిసి చదువుకున్నారు. ఏళ్లుగా ఒకే ఊరిలో ఉంటున్నారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా తమ స్నేహితుడు మృతి చెందాడు. ఆప్తమిత్రున్ని కోల్పోవడంతో ఆ కుటుంబానికి చేతనైన విధంగా ఆదుకునేందుకు బాల్య స్నేహితులు ముందుకు వచ్చారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో 1997-98లో పదవ తరగతి పూర్తి చేసిన లింగస్వామి బాల్య స్నేహితులు రూ. 1.25 లక్షల నగదును జమ చేశారు. శనివారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మలో పాల్గొని మృతుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాదిత కుటుంబానికి స్నేహితులు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు ఉయ్యాల చంద్రశేఖర్, రూపని గణేష్, బాలగోని కృష్ణ, మేకల శ్రీహరి, రూపని సాగర్, సుంకరి క్రాంతి, ఏరుకొండ వెంకన్న, ఉయ్యాల సంధ్య, ఎండి ముంతాజ్, ఆరూరి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం


*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:*



అనుముల ప్రాజెక్టు పరిధిలోని జెడ్‌పీహెచ్‌ఎస్ హాలియా, కొత్తపల్లి హై స్కూల్‌లలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం కిషోర బాలికలకు సీడపీఈవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్ రమాదేవిలు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా మిలిట్స్ ప్రాముఖ్యత గురించి, హిమెగ్లోబిన్ శాతం గురించి, పోషకాహారంతో పాటు రోజు వ్యాయామకం కూడా అయితే ముఖ్యమని తెలిపారు. అనంతరం హాలియా పీహెచ్‌సీ లాబ్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ టెస్ట్‌లు చేసి తక్కువ శాతం ఉన్న వారికి ఐఎఫ్ఏ టాబ్లెట్స్‌లను అందజేశారు. అంతకు ముందు పిల్లలచే యోగ, ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకట్‌రాంరెడ్డి, ఝాన్సీ, మాధవి, సూర్యకాంతం, వెంకటేశ్వర్లు, ఎఎన్ఎమ్ పార్వతి, అశా రాజకుమారి, అంగన్‌వాడీ టీచర్ వజ్రమ్మ, విజయ, పుష్ప, నర్మ, సునీత, నాగజ్యోతి, గోవిందమ్మ , కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# 7న సిపిఐ నకిరేకల్ నియోజకవర్గ సమావేశం

*చిట్యాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ నకిరేకల్ నియోజకవర్గ సమావేశం ఈ నెల 7న నకిరేకల్ పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని సిపిఐ మంల కార్యదర్శి ఎండి అక్బర్ తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టు పూర్తి, దళిత బంధు అమలు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తదితర అంశాల గురించి జీపు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, గీతపనివారల సంఘం మండల భాద్యులు మేకల భిక్షం, ఏఐటియుసి మండల భాద్యులు సురకంటి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*చిట్యాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన జరిపే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్‌లు కోరారు. చిట్యాలలో మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక, కర్షక సదస్సుకు హాజరై మాట్లాడారు. రైతు చట్టాలను పూర్తి స్థాయిలో రద్దు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని బలపరుస్తూ ఏప్రిల్ 5న మండల కేంద్రంలో జరిపే నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఐతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆరూరి శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు వడ్డేపల్లి ఎల్లయ్య, ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహ, సిలివేరు అంజయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, పాల లక్ష్మయ్య, బాకి అండాలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

*బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానకిఇ చెందిన కురిమిండ్ల పోచమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.45 వేల చెక్కును ఆయన వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి తో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సిఎంఆర్ఎఫ్ నిలుస్తుందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల ప్రదాన కార్యదర్శి పంజాల సతీష్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ములగారం పాండు, మాజీ వార్డు సభ్యులు కడెం జంగయ్య, గ్రామశాఖ ఉపాద్యక్షులు గాండ్ల బాలరాజు తదితరులున్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరాలు

*బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణా మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మండంలోని బ్రాహ్మణపల్లి, రహీంఖాన్‌గూడ గ్రామాల్లో శనివారం నిర్వహించారు. 6వ రోజు ప్రత్యేక శిబిరంలో యూనిట్-1, యూనిట్-2 ల ఆద్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అందరూ సాంగ్స్, డాన స్, బతుమక్మ ఆటా.. పాటలతో గ్రామ ప్రజలు ఉత్స హ పరిచారు. రగామంలో మహిళలు కూడా వాలంటీర్స్ తో కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. గ్రామ సర్పంచు మంచాల రవి ఈ సందర్భంగా తన చిన్ననాటి కళాశాల, పాఠశాల స్థాయి అనుభవాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి పంచుకున్నారు. ఇంటింటి సర్వే సందర్భంగా వాలంటీర్లు పలు అంశాలను ప్రజల నుంచి వివరాలను సేకరించారు. ఎన్ఎస్ఎస్ పిఓలు డా॥విజయలక్ష్మి, ఝూన్సీ రాణిలు సర్పంచుతో పాటు గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సురక ఒటి సత్తిరెడ్డి, మంచాల రవికుమార్, ప్రిన్సి పల్ డా॥ఆర్.పాండురంగ శర్మ, ప్రోగ్రాం అదికారి డా॥విజయలక్ష్మి, ఎన్.ఝూన్సీ రాణి, లెక్చరర్స్ ఎ.ప్రతిభ, సంతోష తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గూడూరు శ్రీనివాస్‌రెడ్డి జా ఞపకార్థం గూడూరు మంజునాథ్‌రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ కార్యరకమంలో గూడూరు ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సి ంహా, వంగరి రఘు, నాగరాజు, జవహార్, చిలివేరు వెంటకేశం, సూరపల్లి శివాజీ, దిండు భాస్కర్, బద్దం యాదయ్య, ఎండి.షరీఫ్, ఉప్పల నాగరాజు, గిరిబాబు, శ్రావణ్‌కుమార్, సాయి, రియాజ్ తదితరులున్నారు.

## ఉత్తమ సర్పంచ్ సుర్వి యాదయ్యను సన్మానించిన మంత్రి కేటిఆర్

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచు సుర్వి యాదయ్య ఆ గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసినందుకు గాను ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు శనివారం మంత్రి కేటిఆర్ ప్రత్యేకంగా జరిగిన అవార్డు ప్రధానోత్స వ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా మంత్రి కేటిఆర్‌ఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్లబెల్లి దయాకర్‌రావు తదితరులున్నారు.

## టోల్ ధరల పెంపుకు నిరసన

*చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

జోటోల్ ధరలు పెంచడం మూలంగా లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంతంగి టోల్‌గేట్ వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య మాట్లాడుతూ 5 శాతం టోల్ ట్యాక్సీ పెంచడం దారుణమన్నారు. వెంటనే పెంచిన టోల్ టాక్సీ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండు లింగన్నగౌడ్, లింగస్వామిగౌడ్, మహేష్, లక్ష్మణ్,రాములు, మల్లేశం, మల్లయ్య తదితరులున్నారు.

## బహుజన బాటను జయప్రదం చేయండి : అందోజు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



మునుగోడు నియొజకవరగంలోని ప్రతి గ్రామంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలను రాజ్యాదికారం దిశగా చైతన్యం చేయడం కోసం బిఎస్‌పి ఆద్వర్యంలో చేపట్టిన బహుజన బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి పిలుపునిచ్చారు. శనివారం నారయణపురం మండల నాయకులతో ఆయన సమావేశమై ఉప ఎన్నికల్లో మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో సుమారు గ్రామానికి 10 చొప్పున 300 హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజా కోర్టులో నిలదీయాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో 30 లక్షల నిరుద్యోగుల తరపున రాజీలేని పోరాటం చేస్తున్న ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్లను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు ఏర్పుల అర్జున్, గండు నాగేంద్రబాబు, కత్తుల నర్సి ంహా, మండల అధ్యక్షులు ఎర్రోజు వెంకటయ్య, నాయకలు చిరగోని మహేష్, రవి, కుమార్, సుక్క లింగస్వామి, ప్రదీప్ తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో గాంధీ విగ్రహానికి రక్షణ కల్పించాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ గాంధీ పార్కులోని గాంధీ విగ్రహం చెయ్యి విరగొట్టిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ నాయకులు గాంధీ విగ్రహం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం దుండగులను శిక్షించి గాంధీ విహ్రానికి రక్షణ కల్పించాలని కోరుతూ సిఐ మల్లికార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి, మర్ల శ్రీశైలం, చిమకండ్ల మధు, గుండ్ల శ్రీకాంత్, చెరుకు లింగస్వామి, ముద్దం రాజు, సులా ్తన్ రాజు, అంతటి లోకేష్, సాయికుమార్, రఘు, జీవన్‌రెడ్డి తదితరులున్నారు.

## గిరిజన బాంధవుడు సిఎం కేసిఆర్ : ఎమ్మెల్యే కూసుకుంట్ల

### గిరిజన తండాల అభివృద్దే లక్ష్యం

### రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సిఎం కేసిఆర్ నిజమైన గిరిజన బాంధవుడు అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిరిజన తండాలైన కొర్రతండా, గంగమూలతండా, కడపగండితండా, డాకుతండా, రాధానగర్, బోటిమీది, మర్రిబావితండా గ్రామాల్లో రూ.4 కోట్లతో చేపట్టిన సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిరా ్మణ పనులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లల్లో నియోజవకర్గం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. ఉప ఎన్నికల తర్వాత అభివృద్ధి పుంజుకుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సిఎం కేసిఆర్ నిరంతరం పాటుపడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, బిఆర్ఎస్ చేతల ప్రభుత్వమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, వైస్ ఎంపిపి రాజు, ఎంపిటిసిలు కరంటోతు విజయ, నరేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరి జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, ఆయా తండాల సర్పంచులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పున నిర్మాణానికి విరాళం

*బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో మూల విరాట్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పున నిర్మాణం కోసం బీబీనగర్ గ్రామానికి చెందిన గోళి నరేందర్‌రెడ్డి-సునితారెడ్డి దంపతులు, కుమార్తెలు హక్షిత, హర్షినిలు ఆలయ నిర్మాణం కోసం సమకూర్చిన రూ.లక్షా 116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్‌లకు అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అద్యక్షులు వెల్లంకి హర్షవర్ధన్‌రెడిడ, చెరుకు అచ్చయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, గౌటి అండాలు, ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు తదితరులున్నారు.

## విహార యాత్రకు వెళ్లిన హరిజనవాడ విద్యార్థులు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరినవాడలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే క్షేత్ర పర్యనటలో భాగంగా హైద్రాబాద్‌లో విజ్ఞాన విహార యాత్రా పర్యటించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని నెహ్రూ జువాలాజికల్ పార్కు, మ్యూజియం తదితరాలను సందర్శించి పరిశీలించారు. వీరి వెంట పాఠశాల ప్రదానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

# రైతు కష్టం వర్షార్పణం

**- అకాల వర్షంతో రైతు గోస వర్ణనాతీతం**

**- 54 ఎకరాలలో మొక్కజొన్న పంట, 35 ఎకరాలలో వరిపంట**

**- నేలకొరగడంతో వాటిల్లిన నష్టం**

**- పంట నష్టాన్ని పరిశీలించి ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపిన వ్యవసాయాధికారి, సిబ్బంది**

చింతలపాలెం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రెక్కలు ముక్కలు చేసుకొని ఎన్నో ఆశలతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలపై వరుణదేవుడు రైతన్నల ఆశల పై నీళ్లు చల్లాడు. పంటపండించి అమ్ముకోవడానికి సిద్ధపడుతున్న రైతుకు వరుణదేవుడు నిరాశ కలిగించాడు. ఒక్క సారిగా వచ్చిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి కళ్లాలలో ఆరబెట్టిన మిరపకాయలు, వడ్లు తడిసాయి. దీం తో రైతన్నలు ఆశలు ఒక ్కసారిగా ఆవిరయా ్యయి. శుక్రవారం చింతలపాలెం మండలంలో ఒక ్కసారిగా భారీ వర్షం రావడంతో నేలకు ఒరిగిన మొక ్కజొన్న, వరిపంటను చూసి రైతులు లబోదిబోమంటున్నారు. రాత్రనక, పగలనక ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిందని సంబరపడేలోపు అనుకోకుండా కురిసిన వర్షానికి నాశనమైన పంటలు, కళ్లాలలో తడిసిన మొ క్క జొన్న కంకులను, మిర్చిని చూసి అన్నదాతలు ఏంచేయాలో పాలుపోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేల రూపాయలను వెచ్చించి పంటలను సాగు చేస్తే తీరా చేతికి వచ్చే సమయానికి వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. తడిసిన జొన్న, మొక్కజొన్న, వరి ధానా ్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేసు ్తందో లేదో అనే దిగులుతో రైతులునా ్నరు. కాని వరుణదేవుడి రూపంలోచేతికి వచ్చే పంటలు వర్షార్పణం కావడంతో రైతుల గోస వర్ ్ణనాతీతంగా మారింది. పంటలు నష ్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందించాలని వేడుకుంటున్నారు. పంట నష్టంపై వ్యవ సాయాధికారిని వివరణ కోరగా పంట నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనా వేశామని, మండలవ్యాప్తంగా తమ్మవరం, వెల్లటూరు, చిం త్రియాల, చింతలపాలెం, దొండపాడు తదితర గ్రామాలలో 54 ఎకరాలలో మొక్కజొన ్న, 35 ఎకరాలలో వరి పంట నేలకొరిగి రైతులకు పంటనష్టం వాటిల్లిందని ఇంఛార్జ్ మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం

గుర్రంపోడ్, ఏప్రిల్1, ప్రభాతవార్త :

నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని కొప్పోలు గ్రామం గుర్రంపోడ్ మండలం ఆత్మీయ సమ్మేళనంకి ముఖ్య అతిధిగా హాజరైన గుత్తా అమిత్‌రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు కోలాటాలు, డప్పు దరువుల సందడితో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించడంతో కొప్పోలు గులాబీమయంగా మారింది. 2014లో మాజీ శాసన సభ్యులు నోముల నర్సింహ్మయ్య గుర్రంపోడు మండలానికి వచ్చినప్పుడు వెన్నంటి ఉన్న ఉద్యమకారుడు రఘురామరెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో లేకపోవడం చాలా బాధాకరం, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. 2018కి ముందు నియోజకవర్గ ప్రజలు సమస్యలు చెప్పుకోవాలంటే ఎమ్మెల్యే అందుబాటులో ఉండేవాడు కాదు నియోజకవర్గ ప్రజలు ఒకప్పుడు ఎమ్మెల్యేకు ఏదైనా సమస్యలు చెప్పుకోవాలంటే చెప్పుకోలేని పరిస్థితి 2018 తర్వాత నియోజకవర్గంలో ప్రజలకోసం 24గంటలు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం. 2014 ముందు కరెంటు లేక చుక్కలు లెక్క పెట్టుకుంటూ ఆరు బయట పడుకునే పరిస్థితి ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి లేని గుడిలేదు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం లబ్ది పొందని ఇల్లు లేదు. రైతన్నల వ్యవసాయ కులాలకు 24 గంటలు ఉచిత విద్యుత్ వచ్చిన ఘనత కేసిఆర్‌దే. కేసిఆర్ 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో పేద ప్రజల బాధ తెలుసుకొని మెనిఫెస్టోలో పెట్టని పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన నాయకుడు కేసిఆర్. ఒకప్పుడు ఆడపిల్లకు పెళ్ళి చేయాలంటే పుస్తెలు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి. తెలంగాణ సాధించుకున్న తర్వాత పేద బిడ్డకు పెళ్లయితే మేనమామ రూపంలో ఒక లక్ష 16వేలు అందజేస్తున్న నాయకుడు కేసిఆర్. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఒక్కొక్క గ్రామంలో రూ. 35లక్షల నుండి రూ. కోటి వరకు సిసి రోడ్లు కాంగ్రెస్ కుటుంబాన్ని కాని ఆయనను ఆయనే కాపాడుకోలేని పరిస్థితి రేవంత్‌రెడ్డిది. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునే నాయకుడు ఒక్క కేసిఆర్. తెలంగాణలో ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమపథకం దేశంలో ప్రవేశపెట్టాలని టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా మార్చిన నాయకుడు కేసిఆర్. బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ మాత్రం అభివృద్ధి కోసం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు మీ గ్రామాలకు వెళ్ళిచర్చలు పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరంజిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గజ్జల చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు జలగం శ్రీనివాసరావు, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వనమా వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కామెర్ల జానయ్య, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, ప్రచార కార్యదర్శి నల్లబెటి పురుషోత్తం, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోతి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడచక్రవర్తి, నాగరాజునాయక్, కామాల్ల నర్సింహ్మా, కేశని యాదగిరిరెడ్డి, పోలె రామచంద్రం, బద్రి యాదయ్య, మండలి దీపరాములు, చంద్రమౌళి, పద్మవెంకటేశ్వర్లు, బొమ్ము బాలమల్లయ్య, మద్రి సైదులు, సల్వాజీనగేష్, బాల్‌రెడ్డి, బచ్చనబోయిన శ్రీను, మాజీ సర్పంచ్‌లు రంగరాజు వెంకటేశ్వర్లు, జలా మల్లేష్, ఎంపిటిసిలు పురం హేమలత వేణు, గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, కేసని వెంకట్‌రెడ్డి,సీనియర్ నాయకులు కర్ణాకర్‌రావు, గాలి కొండల్, మేకల వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, దాసరి యాదయ్య, దైద శ్రీనివాస్‌రెడ్డి, టివైఎస్ ఆర్గనైజర్ వెలుగుశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు కంచర్ల శ్రీవాణి, మండలయూత్ అధ్యక్షులు కుప్ప పృద్వీరాజ్,మండలరైతుసంఘం అధ్యక్షులు తెలీకుంట్లకుర్మారెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బొంగరాలశ్రీను, ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్,ఉప అధ్యక్షులు కట్ట సత్యనారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్, నాయకులు తన్నీరు నగేష్, శివర్ల శ్రీను, మారుపాక చిరంజీవి, ఆవుల చంటి, కమల్లరాములు, సహదేవ్, నిరసనమెట్ల సందీప్, సింగం నాగరాజు, పోలేని నర్సింహ్మా, ఆవులకుమార్, తదితరులు పాల్గొన్నారు.




# జీవో నెం. 58,59 ద్వారా ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు కట్ఆఫ్ తేది 2 జూన్ 2014 నుండి 2 జూన్ 2023 వరకు పొడగింపు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :



రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెం. 58,59 ద్వారా ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ కొరకు 2 జూన్ 2014 వ తేది వరకు ఉన్న కట్ఆఫ్ తేదిని 2జూన్ 2020 వరకు పెంపు చేసినందుకు అర్హులైన వారు స్థలాల క్రమబద్ధీకరణకు ఈనెల 1 నుండి 30వ తేది వరకు ( 1.4.2023 నుండి 30.4.2023 ) మీ సేవ కేంద్రంల ద్వారా దరఖాస్తులు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వం భూములపై క్రమబద్ధీకరణ, హక్కుల బదిలి చేయుట కొరకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాల్లో 125 చ.గ.లలో ఇళ్ళు నిర్మించుకున్న వారికి అభ్యంతరం లేని భూములకు జీ.ఓ 58 ద్వారా ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి హక్కులు కల్పించనున్నట్లు 125 చ.గ.లు దాటిని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి మార్కెట్ రేట్ ప్రకారం ధరఖాస్తులు విచారణచేసి అర్హులైన వారికి క్రమబద్ధీకరణ హక్కులు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కనుక ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని మీ సేవ ద్వారా ఈనెల 30వ తేదిని దరఖాస్తు చేసుకోవాలని ఈ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి ముందంజ

తిప్పర్తి, ఏప్రిల్1, ప్రభాతవార్త :



అనిశెట్టిదుప్పలపల్లి గ్రామంలో జరిగిన టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో 13 గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్తలు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాల నిర్వహణలో వాటిని ప్రజల వద్దకు చేర్చడంలో అన్ని వార్గల ప్రజలకు ఏదో ఒక రూపంలో ప్రభుత్వం ద్వారా లబ్ది చెందారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకపోతుందని బంగారు తెలంగాణ కోటి ఎకరాల మాగాణి అయ్యిందని, ఒకప్పుడు కరెంటుకు మంచినీటికి సాగునీటికి, ఎరువులు విత్తనాలకు ఎలాంటి పరిస్థితి ఉందో ఈనాడు ప్రజలు బెరిజు వేసుకోవాలని ప్రతి బజారులో ప్రతి మూలలో ప్రతి ఇంట్లో చర్చ జరుపుకోవాలని సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అందుకు టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచవలసి ఉందన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, జెడ్పిటో బిఆర్ఎస్ పార్టీఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు చీర పంకజ్‌యాదవ్, సుంకరి మల్లేష్‌గౌడ్, కటికం సత్తయ్య గౌడ్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వంటపాక పరుశరాములు, వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, మండలపార్టీ కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, రొట్టెల రమేష్, జిల్లా రైతుబంధు కమిటి సభ్యురాలు వరపర్తి జ్యోతి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొంద్రస్వరూప, కంచర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.